


పవన్ కళ్యాణ్‌తో నాకు మంచి సంబంధాలున్నాయ్..

# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



సముద్ర గర్భంలో తప్ప గల్ఫ్‌లో మీకు చోటు లేదు

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 64 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 01-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## అమెరికాతో పాకిస్థాన్ డబుల్ గేమ్?

- ఇరాన్‌కు అండగా కీలక నిర్ణయం!
- అమెరికా, ఇరాన్ మధ్య మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్
- ఇరాన్‌తో వాణిజ్యం కోసం ఆరు భూమార్గాలను తెరిచిన పాక్
- ట్రంప్ 'గరిష్ఠ ఒత్తిడి' వ్యూహాన్ని దెబ్బతీసే చర్యగా విమర్శలు
- పాక్ డబుల్ గేమ్ ఆడుతోందన్న అమెరికా భద్రతా నిపుణులు
- పాక్ విశ్వసనీయతపై ఇజ్రాయెల్, ఇరాన్‌ల నుంచి కూడా సందేహాలు




అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఇరు దేశాల శాంతి కోసం మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ తీసుకున్న - మిగతా 2 లో

## ఇరాన్ తో యుద్ధం

- అమెరికా నష్టం అంతా ఇంతా కాదు!
- ఇరాన్‌తో యుద్ధం వల్ల 25 బిలియన్ డాలర్లు నష్టపోయామన్న అమెరికా
- అత్యాధునిక క్షిపణులు, బాంబుల నిల్వలు గణనీయంగా తగ్గాయని వెల్లడి
- రక్షణ బడ్జెట్‌ను 40 శాతం పెంచాలని రక్షణ మంత్రి ప్రతిపాదన
- సహకరించని మిత్రదేశాలకు తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక



ఇరాన్‌తో యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థపై పెను భారాన్ని మోపింది. ఈ యుద్ధం కారణంగా ఇప్పటివరకు తమకు సుమారు 25 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 2.1 లక్షల కోట్లు) ఖర్చయినట్లు పెంటగాన్ బడ్జెట్ చీఫ్ అధికారికంగా ప్రకటించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత అమెరికా ప్రభుత్వం విడుదల చేసిన అత్యంత సమగ్రమైన అంచనా ఇదే కావడం గమనార్హం. ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన దాడుల - మిగతా 2 లో

## ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులకే ప్రాధాన్యమా?



- రాష్ట్రంలో ఇంధన కొరతపై ప్రభుత్వంపై వైఎస్ షర్మిల విమర్శలు
- ప్రజలు, రైతులను కాదని కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణ
- అమరావతి కాంట్రాక్టర్ల కోసం డీజిల్ కోరడాన్ని తప్పుబట్టిన షర్మిల
- ముందు ప్రజలకు ఇంధనం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్
- ప్రజల కష్టాలు పట్టించుకోకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరిక

రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో - మిగతా 2 లో

## 'టెన్త్'లో ఫలించిన లోకేష్ వ్యూహం

100 రోజుల ప్లాన్ తో మెరుగైన ఫలితాలు



- నేడు ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదల
- విద్యాశాఖ అమలు చేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక
- సమష్టి కృషితోనే మెరుగైన ఫలితాలు సాధించామన్న మంత్రి లోకేష్
- గతేడాది 81.1% ఉత్తీర్ణత నమోదు కాగా, ఈసారి 85.25 శాతానికి చేరిక
- ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఉత్తీర్ణత 72.8% నుంచి 78.39 శాతానికి మెరుగుదల

ఫలితాల్లో బాలుర కంటే బాలికలు 5.22 శాతం అధిక ఉత్తీర్ణత పదో తరగతి ఫలితాల్లో మెరుగైన - మిగతా 2 లో

# అమరావతిపై వైసీపీ దుష్ప్రచారాన్ని ఎదుర్కోండి

- కేబినెట్ సమావేశంలో మంత్రులకు చంద్రబాబు పలు సూచనలు
- మంత్రుల సింగపూర్ పర్యటనపై వైసీపీ విమర్శలను ఖండించిన చంద్రబాబు
- సింగపూర్ మరెవరికీ ఇవ్వని అవకాశాన్ని ఏపీకి ఇచ్చిందని వెల్లడి
- అమరావతిలోని భవనాలను ప్రపంచ స్థాయిలో నిర్మిస్తున్నామన్న సీఎం
- ఏఐ, ఐటీపై మంత్రులు అవగాహన పెంచుకోవాలని సూచన
- జలధార, జల హారతి, సూర్యఘర్ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలని ఆదేశం




ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులకు ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మంత్రుల సింగపూర్ పర్యటన, అభివృద్ధి పనులపై ప్రతిపక్షం

## కవిత కొత్త పార్టీకి ఈసీ గ్రీన్ సిగ్నల్

కానీ పార్టీ పేరులో మార్పు!



- కల్వకుంట్ల కవిత కొత్త పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం
- 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)గా పార్టీ పేరు ఖరారు
- మొదట 'తెలంగాణ రాష్ట్ర సేన'గా ప్రకటించిన కవిత
- బంజారాహిల్స్‌లోని నివాసంలో కవితకు లేఖ అందజేసిన అధికారులు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్థాపించిన కొత్త రాజకీయ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం - మిగతా 2 లో

## 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



- బహిరంగ ప్రదేశాల్లో శిశువులకు పాలు పట్టే సమయంలో ఇబ్బంది పడుతున్న తల్లులు
- కాచిగూడ బస్ టెర్మినల్‌లో తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన సీతక్క
- రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి
- దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మధ్యవర్తుల మాటలు నమ్మి - మిగతా 2 లో

# హైదరాబాద్ మెట్రో ఇక తెలంగాణ ప్రభుత్వ పరం

- హైదరాబాద్ మెట్రో చరిత్రలో ఒక కీలక ఘట్టం ఆవిష్కృతమైంది.
- ఇప్పటి వరకు ఎల్ అండ్ టీ ఆధీనంలో ఉన్న హైదరాబాద్ మెట్రో రైలును తెలంగాణ
- ప్రభుత్వం అధికారికంగా స్వాధీనం చేసుకుంది.
- ఎల్ అండ్ టీ సంస్థ నుంచి 100 శాతం వాటాను గవర్నమెంట్ కొనుగోలు చేసింది.




హైదరాబాద్ మెట్రో కొనుగోలు ప్రక్రియ అధికారికంగా పూర్తి కావడంతో.. ప్రభుత్వంలో మెట్రో రైలు విలీనం అయింది. మెట్రో రైలు ప్రభుత్వం టేకోవర్ చేసుకోవడంతో ఇక టికెట్ ధరలపై

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు



- ఆపరేషన్ సిందూర్ నిలిపివేత భారత్ సొంత నిర్ణయమని వెల్లడి
- అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్న రాజ్‌నాథ్ సింగ్
- ఆపరేషన్ నిలిపివేయడం వెనుక వ్యూహం ఉందన్న కేంద్రమంత్రి

ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత్ తన సొంత - మిగతా 2 లో

# ఉగ్రవాదులకు దడ పుట్టిస్తున్న మోదీ సర్కార్

- రక్షణ మంత్రి మాటలు వింటే శత్రు దేశాలకు ఇక నిద్ర పట్టదు!
- "మన గడ్డపై ఉగ్రదాడులు జరిగితే కేవలం దౌత్యపరమైన ప్రకటనలు
- సైనికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'స్పర్శ్' పోర్టల్ ద్వారా ఏఐ
- ఈ ఆపరేషన్ కేవలం 72 గంటల్లోనే పూర్తయినా, దీని వెనుక సుదీర్ఘమైన సన్నాహక చర్యలు




"మన గడ్డపై ఉగ్రదాడులు జరిగితే కేవలం దౌత్యపరమైన ప్రకటనలు ఇచ్చే పాత పద్ధతికి భారత్ స్వస్తి పలికింది. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపింది.

## మరోసారి చిక్కుల్లో విజయ్?



- చర్యలు తీసుకోవాలని ఈసీ, పోలీసులకు బాలల కమిషన్ సిఫార్స్?
- ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు
- నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణలు
- విజయ్ పై చర్యలు తీసుకోవాలని తమిళనాడు రాష్ట్ర బాలల హక్కులు
- తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. విజయ్ పై చర్యలు తీసుకోవాలని - మిగతా 2 లో

అఖండ భూమి



## అమరావతిపై వైసీపీ దుష్ప్రచారాన్ని ఎదుర్కోండి

మొదటిపేజీ తరువాయి – చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని సూచించారు. మంత్రుల సింగపూర్ పర్యటనపై వైసీపీ చేస్తున్న విమర్శలను సీఎం తీవ్రంగా ఖండించారు. సింగపూర్ ప్రభుత్వం మరెవరికీ ఇవ్వని అరుదైన అవకాశాన్ని ఏపీకి ఇచ్చిందని, దీనిని రాజకీయం చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. పాలనలో మెళకువలు, సంపద సృష్టి కోసం జరిగిన ఈ పర్యటనను ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు. “మనం ఇతర దేశాల కంటే తక్కువ ఖర్చుతో, అత్యాధునిక టెక్నాలజీతో నిర్మాణాలు చేస్తున్నాం” అని స్పష్టం చేస్తూ, రాజధాని అమరావతిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని దీటుగా ఎదుర్కోవాలని ఆదేశించారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు వంటి భవనాలను ప్రపంచస్థాయి కట్టడాలుగా నిర్మిస్తున్నామని, ఇవి రాష్ట్రానికి గర్వకారణంగా మారుతాయని సీఎం తెలిపారు. ధరల విషయంలో ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను వాస్తవాలతో సహా తిప్పికొట్టాలని సూచించారు. ఇంధన కొరత వంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సాధారణ స్థితికి తెచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర పాలనలో ఏఐ, ఐటీ వినియోగాన్ని పెంచాలని... మంత్రులు కూడా ఈ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చంద్రబాబు సూచించారు. ఉద్యోగుల నియామకాల్లో కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరి చేయాలనే ఆలోచనను పంచుకున్నారు. కేవలం రాజకీయాలే కాకుండా, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఎండల దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా తాగునీరు, ముందస్తు జాగ్రత్తలపై దృష్టి సారించాలని మంత్రులను ఆదేశించారు. జలధార, జల హారతి, సూర్యఘర్ (ఇళ్లపై సోలార్) వంటి కార్యక్రమాల లక్ష్యాలను వేగంగా చేరుకోవాలని సూచించారు.

## ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులకే ప్రాధాన్యమా?

మొదటిపేజీ తరువాయి – విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఇంధన కొరతతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం బడా కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. “డీజిల్ కోసం రైతులు, పెట్రోల్ కోసం సాధారణ ప్రజలు గంటల తరబడి క్యూలలో పడిగాపులు కాస్తున్నారు. ఇలాంటి అత్యవసర స్థితిలో ప్రజా అవసరాలపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం, కాంట్రాక్టర్ల గురించి మాట్లాడటం ఏంటి?” అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల కోసమే ప్రత్యేకంగా డీజిల్ సరఫరా చేయాలని కోరడం ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తోందన్నారు. “రైతు కన్నా కాంట్రాక్టర్ ముఖ్యమా? ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులే ప్రాధాన్యమా? ఇది పాలన కాదు.. పూర్తిగా ప్రాధాన్యతల వైఫల్యం” అని షర్మిల దుయ్యబట్టారు. ముందుగా రైతులకు, సాధారణ ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా జరిగేలా చూడాలని, ఆ తర్వాతే కాంట్రాక్టర్ల గురించి ఆలోచించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కాంట్రాక్టర్లకే ప్రాధాన్యమిస్తే, ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని షర్మిల హెచ్చరించారు.

## కవిత కొత్త పార్టీకి ఈసీ గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి – (సీఈసీ) అధికారికంగా ఆమోదముద్ర వేసింది. కవిత పార్టీకి 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) అనే పేరును ఖరారు చేస్తూ సీఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఎన్నికల సంఘం అధికారులు బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి వెళ్లి అధికారిక లేఖను అందజేశారు. ఈ నెల 25న మేడ్చల్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో కవిత తన కొత్త పార్టీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ సభలో పార్టీ పేరును 'తెలంగాణ రాష్ట్ర సేన'గా వెల్లడించారు. అయితే, ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం ఆ పేరుకు బదులుగా 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు ఆమోదం తెలిపింది. ఈ పేరును కవితకు కేటాయిస్తున్నట్లు ధృవీకరిస్తూ ఎన్నికల సంఘం పంపిన లేఖతో, ఆమె పార్టీకి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఒక కీలక ఘట్టం పూర్తయింది. ఈ అధికారిక ఆమోదంతో కవిత తన రాజకీయ కార్యకలాపాలను 'తెలంగాణ రక్షణ సేన' పేరుతో ముందుకు తీసుకెళ్లనున్నారు.

## ఇరాన్ తో యుద్ధం..

మొదటిపేజీ తరువాయి – వల్ల అమెరికా వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణులు, బాంబుల నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. యుద్ధం ప్రారంభమైన మొదటి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వినియోగించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రక్షణ బడ్జెట్‌పై జరిగిన కీలక సమావేశంలో అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ పాల్గొన్నారు. రక్షణ బడ్జెట్‌ను 40 శాతం పెంచడం ద్వారా గతంలో జరిగిన తక్కువ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, యుద్ధంపై ప్రతిపక్ష డెమొక్రాట్లు, కొందరు రిపబ్లికన్ల వ్యాఖ్యలు “ఓటమిని కోరేవిగా” ఉన్నాయని ఆయన విమర్శించారు. చైనాతో ఆధిపత్యం కోసం కాకుండా, ఒక సమతుల్య సంబంధాన్ని కొనసాగించడానికే అమెరికా ప్రయత్నిస్తుందని హెగ్సెత్ స్పష్టం చేశారు. అయితే, ఇరాన్‌తో యుద్ధంలో సహకరించని మిత్రదేశాలు, ముఖ్యంగా నాటో సభ్య దేశాలు, తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, పోలాండ్ వంటి దేశాలను ఆదర్శవంతమైన మిత్రదేశాలుగా ఆయన కొనియాడారు. గతంలో ఇరాన్ కూడా యుద్ధం వల్ల తమకు రూ. 25 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని, దానికి అమెరికా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది.

## ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి – నిర్ణయం మేరకే నిలిపివేసిందని ఆయన అన్నారు. కానీ అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిలిపివేత వ్యూహాత్మక నిర్ణయమేనని అన్నారు. కానీ సామర్థ్యం లేక నిలిపివేయలేదని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ మన సాయుధ దళాల సమైక్యతకు ఒక ఉదాహరణ అన్నారు. మన త్రివిధ దళాలు సమన్వయంతో ముందుకు వెళ్లాయని ప్రశంసించారు. సొంత నిబంధనలు, నిర్ణయం ప్రకారమే సరైన సమయంలో దానిని ముగించామని తెలిపారు. ఇది మనం స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయమని పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ అంతర్జాతీయ ఉగ్రవాదానికి కేంద్రబిందువు అని రాజ్‌నాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదం కేవలం దేశ వ్యతిరేక చర్య మాత్రమే కాదని, దానికి బహుముఖ కోణాలు ఉన్నాయని అన్నారు. దానిని కూకటివేళ్లతో పెకలించాలని ఆయన పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అనునిత్యం ఉగ్రవాదానికి మద్దతుగా నిలుస్తోందని ఆరోపించారు. భారత్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి కేంద్రమైతే పాకిస్థాన్ మాత్రం తీవ్రవాదానికి కేంద్రబిందువు అని రాజ్‌నాథ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

మోసపోవద్దని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు అధికారికంగా ఐసీడీఎస్ (×జఖా)ను మాత్రమే సంప్రదించాలని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో శిశువులకు పాలు పట్టే సమయంలో తల్లులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, కాచిగూడ బస్ టెర్మినల్‌లో 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సూచనలు చేశారు. ఇలాంటి 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. ముఖ్యంగా సమ్మక్క-సారలమ్మ జాతర వంటి భారీ జనసమూహాలు ఉండే చోట కూడా తల్లుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమెరికాతో పాకిస్థాన్ డబుల్ గేమ్?

మొదటిపేజీ తరువాయి – ఒక నిర్ణయం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇరాన్‌తో వాణిజ్యం కోసం తమ భూభాగం మీదుగా ఆరు మార్గాలను తెరుస్తున్నట్లు పాక్ అధికారికంగా ప్రకటించింది. ఈ చర్య, ఇరాన్‌పై అమెరికా అమలు చేస్తున్న కఠిన ఆర్థిక ఆంక్షలను నీరుగార్చడమేనని, పాకిస్థాన్ “డబుల్ గేమ్” ఆడుతూ అమెరికాకు వెన్నుపోటు పొడిచిందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హర్మూజ్ జలసంధి మీదుగా ఇరాన్ సముద్ర వాణిజ్యాన్ని దిగ్బంధించి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలన్నది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యూహం. దీనిని “గరిష్ఠ ఆర్థిక ఒత్తిడి” (ఝఇఅఐబఐ వఱశీఅశీఎఱఛ జూతీవంంబతీవ) విధానంగా ఆయన అభివర్ణిస్తున్నారు. అయితే, పాకిస్థాన్ తాజా నిర్ణయంతో ఇరాన్ తన వాణిజ్యాన్ని, ముఖ్యంగా రష్యా, చైనాలతో లావాదేవీలను ఈ భూమార్గాలు ద్వారా నిరాటంకంగా కొనసాగించే అవకాశం లభించింది. దీంతో ట్రంప్ వ్యూహానికి పెద్ద గండి పడినట్లయింది. ఈ పరిణామంపై అమెరికా జాతీయ భద్రతా నిపుణుడు డెరెక్ జె గ్రాస్‌మన్ తీవ్రంగా స్పందించారు. “ట్రంప్ ప్రభుత్వానికి ఇది కొత్త సమస్య. మీకు మిత్రుడైన పాకిస్థాన్, ఇరాన్‌కు ఆరు భూమార్గాలను తెరవడం హర్మూజ్ జలసంధిలో మీరు ఏర్పాటు చేసిన దిగ్బంధనాన్ని బలహీనపరిచింది. అమెరికా ఒత్తిడిని తట్టుకోవడానికి ఇది ఇరాన్‌కు సహాయపడుతుంది. ఇస్లామాబాద్ మరోసారి అమెరికాతో డబుల్ గేమ్ ఆడింది” అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. డాన్ పత్రిక కథనం ప్రకారం ఇప్పటికే పాక్ ఓడరేవుల్లో ఇరాన్ వెళ్లాల్సిన సుమారు 3,000 కార్గో కంటైనర్లు నిలిచిపోయాయి. తాజా నిర్ణయంతో అవన్నీ ఈ భూమార్గాల ద్వారా ఇరాన్‌కు చేరనున్నాయి. కేవలం అమెరికా మాత్రమే కాదు, పాకిస్థాన్ మధ్యవర్తిత్వ పాత్రపై ఇతర దేశాలు కూడా సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. పాకిస్థాన్ నమ్మదగిన మధ్యవర్తి కాదని భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆసక్తికరంగా పాకిస్థాన్ సహాయం పొందుతున్న ఇరాన్ కూడా దాని నిష్పాక్షికతను శంకించడం గమనార్హం. పాక్ తమకు మంచి మిత్రుడే అయినప్పటికీ, అది అమెరికా ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని, అందువల్ల సరైన మధ్యవర్తి కాదని ఇరాన్ జాతీయ భద్రతా కమిషన్ ప్రతినిధి ఇబ్రహీం రెజాయీ పేర్కొన్నారు. ఈ పరిణామాలతో పాకిస్థాన్ దౌత్యపరమైన విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారింది.

# 'టెన్త్'లో ఫలించిన లోకేష్ వ్యూహం

మొదటిపేజీ తరువాయి – ఉత్తీర్ణత సాధించడం అనేది ఐకమత్యంగా, అంకితభావంతో సాధించిన సమష్టి విజయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని, అయితే అమలు చేసిన ప్రణాళికలు విజయవంతం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల్లో నైతిక విలువలు, సమగ్ర వికాసం కోసం మరింత కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి సమాజ సహకారం ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఫెయిలైన వారు ఆత్మన్యూనతకు గురికావొద్దని, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చని భరోసా ఇచ్చారు.

### 100-రోజుల కార్యాచరణ ప్రణాళిక

“పూను స్పర్థలు విద్యలందే-వైరములు వాణిజ్యమందే” అనే గురజాడ మాటలను స్ఫూర్తిగా తీసుకుని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' మిషన్ ప్రారంభమైంది. ఇందులో భాగంగా రూపొందించిన '100-రోజుల కార్యాచరణ ప్రణాళిక' సత్ఫలితాలనిచ్చింది. 2025 డిసెంబర్ 6 నుంచి 2026 మార్చి 15 వరకు పకడ్బందీగా అమలు చేసిన ఈ ప్రణాళికలో, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా 46 స్లిప్ టెస్టులు నిర్వహించారు. ఈ మార్కులను 'లీప్' మొబైల్ యాప్‌లో నమోదు చేసి, ప్రతిరోజూ 6 డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా విశ్లేషించారు.

### షైనింగ్ స్టార్స్ .. రైజింగ్ స్టార్స్

స్లిప్ టెస్టులలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని 'షైనింగ్ స్టార్స్', 'రైజింగ్ స్టార్స్'గా గుర్తించారు. వారి వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన అందించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

### సాధనే విజయం

“సాధనమున పనులు సమకూరు ధరలోన” అన్న వేమన వాక్కును నిజం చేస్తూ, విద్యార్థులతో క్రమం తప్పకుండా సాధన చేయించడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఇందుకోసం విద్యాశాఖ ప్రత్యేకంగా మోడల్ పేపర్లు, క్వశ్చన్ బ్యాంకులను ఉచితంగా అందించింది. ముఖ్యంగా, నాన్-లాంగ్వేజ్ సబ్జెక్టుల కోసం ద్విభాషా (బై-లింగ్యువల్) పద్ధతిలో, ఒకవైపు తెలుగు మరోవైపు ఇంగ్లీషులో ప్రశ్నపత్రాలు రూపొందించి ఇవ్వడం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడింది.

### ఏ ఒక్క అవకాశం జారకుండా

డ్యాష్‌బోర్డ్ విశ్లేషణ ద్వారా విద్యార్థుల బలాబలాలను ముందుగానే అంచనా వేశారు. దీనికి అనుగుణంగా ప్రతి పాఠశాలకు 15 కార్యాచరణ ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేశారు. స్లిప్ టెస్టులలో వెనుకబడిన విద్యార్థుల కోసం 30 రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా నిర్వహించి, వారిపై దృష్టి సారించారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు ప్రీ-ఫైనల్, గ్రాండ్ టెస్టులు నిర్వహించారు.

### అమలు చేసిన పథకాలు ఇవీ

ఈ కార్యాచరణ ప్రణాళికతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా విద్యార్థులకు అండగా నిలిచాయి. రుచికరమైన మధ్యాహ్న భోజనం, 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' పేరుతో యూనిఫాం, బ్యాగు, షూ, పుస్తకాలు వంటివి ఉచితంగా అందించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా తల్లులకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించారు. ఈ సమన్వయ కృషి ఉత్తమ ఫలితాలకు బాటలు వేసింది.

### కృషికి తగ్గ ఫలితాలు

మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణ, అధికార యంత్రాంగం కృషి ఫలితంగా, మార్చి 2026 పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. గతేడాది 81.1%గా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 85.25 శాతానికి చేరింది. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఉత్తీర్ణత 72.8% నుంచి 78.39 శాతానికి పెరగడం విశేషం.

### భళా బాలిక

ఈ ఏడాది ఫలితాల్లో బాలుర కంటే బాలికలు పైచేయి సాధించారు. బాలుర ఉత్తీర్ణత 82.68% కాగా, బాలికలు 87.90% ఉత్తీర్ణతతో సత్తా చాటారు. బాలుర కంటే 5.22% అధిక ఉత్తీర్ణత సాధించి 'భళా' అనిపించుకున్నారు.

### ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలలే మిన్న

రాష్ట్రవ్యాప్తంగా సున్నా శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు 16 ఉండగా, వాటిలో 11 ప్రైవేట్ పాఠశాలలు కావడం గమనార్హం. ప్రభుత్వ యాజమాన్య పరిధిలోని పాఠశాలలు కేవలం 5 మాత్రమే ఈ జాబితాలో ఉన్నాయి. ఇది ప్రభుత్వ విద్య నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తోందని విద్యా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# మరోసారి చిక్కుల్లో విజయ్?

మొదటిపేజీ తరువాయి – తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (౧చీూజూజ=) పోలీస్? శాఖతో పాటు ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. పిల్లలను భావోద్వేగపరంగా ప్రేరేపించి, ౧ఎఖకి ఓటు వేసేలా తమ తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చేలా చేసి వారిని ఓట్లు సేకరించే సాధనంగా విజయ్ ఉపయోగించుకున్నారని కమిషన్ పేర్కొంది. ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణల నేపథ్యంలో కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. “ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ చట్టాల ప్రకారం పిల్లలను సహాయకులుగా లేదా సామాన్య ప్రజలను చేరుకోవడానికి ఒక మాధ్యమంగా ఉపయోగించడం నిషేధం. ఈ విషయంలో తమిళ వెట్రి కళగం నాయకుడు జోసెఫ్ విజయ్, ఆయన ప్రచార విభాగం తమ రాజకీయ పార్టీని సామాన్య ప్రజలకు చేరవేయడానికి పిల్లలను సహాయకులుగా, మాధ్యమంగా చాలా చాకచక్యంగా ఉపయోగించుకున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఏమాత్రం అనుమతించే వ్యూహం కాదు. ఈ క్రమంలోనే ఆయన బాలల న్యాయ (సంరక్షణ, రక్షణ) చట్టం, 2015లోని సెక్షన్లు 75, 83లను ఉల్లంఘించారు. అందువల్ల, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు విజయ్‌పై అధికారిక విచారణ జరపాలి.

### తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

మరోవైపు పిల్లలను రెచ్చగొట్టే విధంగా ఉన్న విజయ్ ప్రసంగాలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, యూట్యూబ్‌లో ప్రచారం అవుతున్నాయని బాలల కమిషన్ గుర్తుచేసింది. అలాంటి కంటెంట్‌ను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. “అయితే, పెద్దలు ఇలాంటి చట్టపరమైన ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుంది. కానీ పిల్లలకు చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన ఉండే అవకాశం లేదు. అందువల్లే, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ విజయ్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.” అని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పేర్కొంది. 2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీవీకే పార్టీ జోరుగా ప్రచారం చేసింది. ఈ క్రమంలోనే ఓ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ౧ఎఖ అధినేత విజయ్, పిల్లలు తమ తల్లిదండ్రులను 'ఈల' (ఔష్ట్రఱర్శ్రీవ) గుర్తుకు ఓటు వేయమని చెప్పాలంటూ సూచించారు. ఈ ప్రసంగం తర్వాత విజయ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివిధ వర్గాల నుంచి అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు తీవ్రమయ్యాయి. రాజకీయ ప్రయోజనాల కోసం పిల్లలను ప్రేరేపించడం చట్టవిరుద్ధమైన చర్య అని విమర్శలు వచ్చాయి.

### ఆలయాలను సందర్శిస్తున్న విజయ్

ఇదిలా ఉండగా ఎన్నికల ముగిసిన తర్వాత సినీనటుడు, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ వరసగా దేవాలయ పర్యటనలు చేస్తున్నారు. బుధవారం మహారాష్ట్రలోని ప్రసిద్ధ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. షిర్డీ చేరుకున్న ఆయనకు ఆలయ పూజారులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. సాయిబాబా ఆలయంలో విజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా సమాధిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట టీవీకే పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఉన్నారు. ఈనెల 23న ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం విజయ్ ప్రార్థనలు చేశారని టీవీకే వర్గాలు తెలిపాయి. విజయ్ రాకతో షిర్డీ ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. తమ అభిమాన నటుడిని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు, అభిమానులు అక్కడికి చేరుకున్నారు. అంతకుముందు తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా తిరుచెందూరులో ఉన్న ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు విజయ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి ఆయుధమైన బల్లెం, శాలువాతో విజయ్‌ను సత్కరించారు. స్వామి నిజరూప దర్శనంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట టీవీకే ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. విజయ్‌ను చూసేందుకు ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు.

# హైదరాబాద్ మెట్రో ఇక తెలంగాణ ప్రభుత్వ పరం

మొదటిపేజీ తరువాయి – నియంత్రణ, మెరుగైన సేవలు, రెండో దశ విస్తరణ వేగం మరింత పెరగనుంది. దీంతో ప్రయాణికులకు మేలు కలుగుతుందని కామన్ పీపుల్ చెప్పుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం.. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ఎల్ అండ్ టీ సంస్థ నుంచి అఫీషియల్‌గా టేకోవర్ చేసుకుంది. దీనికి సంబంధించి ఎల్ అండ్ టీ సంస్థతో డీల్ పూర్తైయింది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి షేర్ల బదిలీ ప్రక్రియ అధికారికంగా పూర్తి అయింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టులో ఎల్ అండ్ టీ సంస్థకు ఉన్న మొత్తం వాటా విలువ రూ. వెయ్యి నాలుగు వందల అరవై ఒక్క కోట్ల 47 లక్షలుగా ఉంది. ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. 1461.47 కోట్ల నిధులను ఎల్ అండ్ టీ సంస్థకు చెల్లించడంతో హైదరాబాద్ మెట్రో రైలు ఆస్తులు, నిర్వహణ బాధ్యతలు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పరం అయ్యాయి. ఈ ప్రక్రియ పూర్తి కావడంతో ఇప్పటివరకు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో నడుస్తున్న ఈ హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కాస్తా.. ఇక నుంచి పూర్తి ప్రభుత్వ సంస్థగా మారిపోనుంది. అయితే ఈ హైదరాబాద్ మెట్రో స్వాధీన ప్రక్రియను ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికే పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ మెట్రో ప్రాజెక్టును కొనుగోలు చేయడం కోసం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కోరిన అప్పు మంజూరు కావడంలో కొంత లేట్ అయింది. దీంతో ఐఆర్ఎఫ్‌సీ నుంచి నిధులు రావడం కాస్త ఆలస్యం కావడంతో ఈ మెట్రో స్వాధీన ప్రక్రియకు సంబంధించిన గడువును మరింత కాలం పొడిగించాల్సిన పరిస్థితి వచ్చింది. తాజాగా ఐఆర్ఎఫ్‌సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు అందడంతో ఈ ప్రక్రియ పూర్తైయింది. ఇక హైదరాబాద్ మెట్రో తెలంగాణ ప్రభుత్వం చేతుల్లోకి రావడంతో ప్రయాణికులకు మంచి రోజులు రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో మెట్రో రైల్ టికెట్ల ధరలు నియంత్రణలో ఉండనున్నాయి. ఇష్టమొచ్చినట్టు టికెటర్ రేట్స్ పెరిగే అవకాశాలు లేవు. మెట్రో రెండో దశ విస్తరణ పనులు మరింత వేగంగా జరిగే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు హైదరాబాద్ మెట్రో ప్రైవేట్ సంస్థ చేతిలో ఉండటంతో వారికి లాభామే తప్ప ఇతర అంశాలను పెద్దగా పట్టించుకోరు. కానీ ఇప్పుడు ప్రభుత్వం చేతిలోకి రావడంతో లాభాల కంటే ప్రజలకు సేవలు అందించేందుకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుపుతున్నారు. 2017 నవంబర్‌లో ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో ప్రస్తుతం మూడు కారిడార్లలో 69 కిలోమీటర్ల మేర తన సేవలు అందిస్తోంది. రోజుకు దాదాపు 4.50 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తూ, ఇప్పటివరకు 86 కోట్ల ప్రయాణాలను నమోదు చేసింది. మొత్తంగా మూడు కారిడార్లలో రైళ్లు నడుస్తున్నాయి. ఎల్ బీ నగర్ నుంచి మియాపూర్ వరకు మొదటి కారిడార్.. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు రెండో కారిడార్.. నాగోల్ నుంచి రాయదుర్గం వరకు మూడో కారిడార్ నడుస్తోంది.

# ఉగ్రవాదులకు దడ పుట్టిస్తున్న మోదీ సర్కార్

మొదటిపేజీ తరువాయి – ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఉద్దేశాలు, మాటలు కాకుండా కఠినమైన చర్యల ద్వారా తన ఉక్కు సంకల్పాన్ని నిరూపించుకుంది” అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఏప్రిల్ 30, 2026న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ భద్రతా సదస్సులో ఆయన మాట్లాడారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించేది లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. “భారత్, పాకిస్థాన్ ఒకేసారి స్వాతంత్ర్యం పొందాయి. కానీ నేడు భారత్ 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' తో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకోగా, పాకిస్థాన్ 'ఇంటర్నేషనల్ టెర్రరిజం' కి కేంద్ర బిందువుగా మారింది” అని పాక్ తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు. ఆయన మాటల్లో.. ఆపరేషన్ సిందూర్ భారత రక్షణ దళాల ఐక్యతకు సజీవ సాక్ష్యంగా నిలిచింది. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఒకే ప్రణాళికతో కలిసికట్టుగా పనిచేశాయి. మన సైన్యం ఇకపై విడివిడిగా కాకుండా ఉమ్మడి ప్రపంచ స్థాయి శక్తిగా ఎదిగిందని రక్షణ మంత్రి స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ కేవలం 72 గంటల్లోనే పూర్తయినా, దీని వెనుక సుదీర్ఘమైన సన్నాహక చర్యలు దాగి ఉన్నాయి. భవిష్యత్తులో శత్రువుల గుండెల్లో భయం పుట్టించేలా సైనిక సామర్థ్యం పెరిగింది. వనరులను వేగంగా సమీకరించడం, వ్యూహాత్మక నిల్వలు, స్వదేశీ ఆయుధాల విశ్వసనీయత మన రక్షణ వ్యవస్థలో అంతర్భాగంగా మారాయి. స్వదేశీ ఆయుధాలపై ప్రపంచ దేశాల దృక్కోణంలో సానుకూల మార్పు కనిపిస్తోంది. ఆపరేషన్ సిందూర్ విజయంతో అనేక దేశాలు మన రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. ఫలితంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.38,424 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 62.66 శాతం అద్భుతమైన వృద్ధి. ఇటీవలి జర్మనీ పర్యటనలోనూ ఐరోపాలోని దిగ్గజ కంపెనీలు భారత ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి కనబరిచాయని, ఇది మన సైనిక విశ్వసనీయతకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆధునిక యుద్ధ తంత్రంలో సాంకేతికత పాత్ర అమాంతం పెరిగింది. సైబర్ డొమైన్, అంతరిక్ష యుద్ధాలు, సమాచార సాంకేతికతతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రక్షణ రంగంలో కేంద్ర బిందువుగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉపయోగించిన బ్రహ్మోస్ లాంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థల నుంచి నిఘా ప్లాట్‌ఫారమ్‌ల వరకు ఏఐ సేవలను అత్యంత సమర్థవంతంగా వినియోగించారు. శత్రువుల దాడులను ముందుగానే పసిగట్టి, ఆ ముప్పును ఆదిలోనే మట్టుబెట్టే ఎన్నో అదృశ్య ఆపరేషన్లలో సైతం ఈ సాంకేతికత విశేషమైన పాత్ర పోషిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైన్యంలో 'ఆగ్మెంటెడ్ ఇన్ఫాంట్రీ' గా మారిందని రక్షణ మంత్రి అభివర్ణించారు. టెక్నాలజీ ఆధారిత యుద్ధ యంత్రంగా సైన్యాన్ని మార్చేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 'రుద్ర' బ్రిగేడ్లు, 'భైరవ్' బెటాలియన్లు, 'శక్తిబాన్' ఆర్టిలరీ రెజిమెంట్లు, 'దివ్యాస్త్ర' బ్యాటరీల వంటి అజేయమైన పోరాట విభాగాలను సైన్యం ఏర్పాటు చేసింది. సైనికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'స్పర్శ్' పోర్టల్ ద్వారా ఏఐ చాట్‌బాట్‌లను ఉపయోగిస్తూ పెన్షన్, వైద్య రికార్డుల సమస్యలను సులభంగా పరిష్కరిస్తూ సైనికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏఐ సాంకేతికతను కేవలం సైన్యానికే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధికి ప్రణాళికలు రచిస్తోంది. 'ఇండియా ఏఐ' మిషన్ కింద మారుమూల పట్టణాల యువత సైతం ఏఐ రంగంలో రాణించేలా అవకాశాలు కల్పిస్తోంది. ఫ్యూచర్ స్కిల్స్ ప్రోగ్రామ్, 10,000 కు పైగా జీపీయూ సామర్థ్యం అందుబాటులోకి తెచ్చింది. విజయవంతంగా ముగిసిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026లో 89 దేశాలు, సంస్థలు మన మేనిఫెస్టోకు మద్దతు పలికాయి. గ్లోబల్ సౌత్ దేశాలకు సైతం ప్రయోజనం చేకూర్చేలా 'ఏఐ ఫర్ ఆల్' అనే మంత్రంతో భారత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోంది. ఏఐ సాంకేతికతతో ఎన్ని లాభాలు ఉన్నాయో అవే స్థాయిలో భయంకరమైన సవాళ్లు కూడా పొంచి ఉన్నాయి. డీప్‌ఫేక్‌లు, సైబర్ దాడులు, స్వయంప్రతిపత్తి గల ఆయుధ వ్యవస్థలతో భవిష్యత్తులో ముప్పు తప్పదని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఏఐ మన చేయి జారితే రక్షణ కోసం సృష్టించిన సాధనమే వినాశనానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా సైన్స్ కలయికతో తయారైన సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ దీనికి అద్భుత ఉదాహరణ. రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, డీఆర్‌డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 01-05-2026

## జగ్గంపేటలో గొప్పగా మురుగన్ ఎంటర్ప్రైజెస్ మిల్క్ ప్రొడక్ట్స్, ఐస్ క్రీమ్స్ స్టోర్ ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు ( కొండబాబు)





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలోని గోకవరం రోడ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మురుగన్ ఎంటర్ప్రైజెస్ - హాప్ డైలీ స్టోర్ ను గురువారం రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ, "జగ్గంపేట ప్రజలకు ప్రీమియం క్వాలిటీతో కూడిన హైజీనిక్ హాప్ డైలీ స్టోర్ డైరీ ప్రొడక్ట్స్ అందించడమే లక్ష్యంగా ఈ స్టోర్ ఏర్పాటు చేయడం అభినందనీయం. అరుణ్ ఐస్క్రీమ్స్, హాట్సన్, అరోక్య వంటి నమ్మకమైన బ్రాండ్ల ఉత్పత్తులు ఇకపై స్థానికంగా హోల్ సేల్ ధరలకే రిటైల్ గా లభించడం సంతోషకరం" అని అన్నారు. మురుగన్ ఎంటర్ప్రైజెస్ నందు పాలు, పెరుగు, పన్నీరు, నెయ్యి, ఐస్క్రీమ్లు, ఐస్క్రీమ్ కేకులు అన్ని రకాలు లభించును. వివాహాది శుభకార్యాలకు, ఇతర ఫంక్షన్లకు బల్క్ ఆర్డర్లు స్వీకరించబడును. నిర్వాహకులు మాట్లాడుతూ, కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడానికి తాము కట్టుబడి ఉన్నామని, ప్రజల ఆదరణతో మరింత ముందుకు సాగుతామని తెలిపారు. అందరూ మా వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. మీ ఆర్డర్ కొరకు ఈ ఫోన్ నెంబర్లు సంప్రదించండి8143639911,8143639933

## నాతవరం మండలంలో 91% ఉత్తీర్ణత

ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాలు బాబు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో పదోతరగతి విద్యార్థిని విద్యార్థులు 91% ఉత్తీర్ణత సాధించారని నాతవరం మండల విద్యాశాఖ అధికారి 2 కామిరెడ్డి వరహాల బాబు తెలిపారు మొత్తం 483 మంది పరీక్షలకు హాజరు కాగా 438 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు 45 మంది ఫెయిలయ్యారు ఎంపీ జడ్పీ హైస్కూల్ విద్యార్థి గండికోట దివ్యశ్రీ 576 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు ఈమెకు స్కూలు సిబ్బంది గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు

## నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ శృంగవరంలో

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న స్పీకర్ అయ్యన్న



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల శృంగవరం గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో భాగంగా ఉదయం 8 గంటలకు రాష్ట్ర శాసనసభాపతి చింతకాయలైన పాత్రుడు హాజరుకానున్నారని తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తెలిపారు ఈ కార్యక్రమానికి టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమక్షంలో ఆత్మీయ సత్కారం



**జగ్గంపేట, ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరికి జగ్గంపేట మండలం ఇర్రిపాకలోని శివకేశవుల ఆలయం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారి సమక్షంలో ఘనంగా ఆత్మీయ సత్కారం జరిగింది. పుష్కర ఎత్తిపోతల పథకం చైర్మన్ అడబాల భాస్కరరావు ఆధ్వర్యంలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారు, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారి ఆశీస్సులతో అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన నాగేంద్ర చౌదరి, అన్నవరంలో జరుగుతున్న కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని భక్తులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనేక ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు హిందూ ధర్మ పరిరక్షణ కోసం, గో సంరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాగేంద్ర చౌదరి అభినందనీయులని టీడీపీ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, గండేపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ, సుబ్బయ్యమ్మపేట మాజీ సర్పంచ్ బొండా శ్రీనుబాబు, ముమ్మిడివరపు లలిత్ బాబు, జనసేన నాయకులు సింగులూరి రామదీప్, గొల్లవిల్లి అప్పలరాజు, గొల్లవిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని చూడాలంటే.కళ్ళు ప్రధా నం.ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్

ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిర ప్రా రంభం.





**పత్తికొండ ఏప్రిల్ 30 అఖండ భూమి న్యూస్:** కళ్ళు ఉంటేనే ఈ ప్రపంచాన్ని చూడగలమని అలాంటి కళ్ళను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ అన్నారు.గురువారం పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు,యువస్పందన సొసైటీ ఆ ధ్వర్యంలో చెన్నై శంకర నేత్రాలయ ఆసు పత్రి వారి సహకారంతో "ఉచిత కంటి వై ద్య శిబిరాన్ని" ఏర్పాటు చేశారు.ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.ముం దుగా జ్యోతి ప్రజ్వలన చేసి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.అత్యాధునిక పరికరాలతో చెన్నై శంకర నేత్రాలయ ఆ సుపత్రి వారు ఉచిత కంటి శిబిరాలు ఏ ర్పాటుచేసిఎంతోమందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటిచూపులను తెప్పించా రని తెలిపారు.పూర్వ విద్యార్థులు యు వస్పందన సొసైటీ ఆధ్వర్యంలో చిట్టెం హనుమాన్ ప్రసాద్ సహకారంతో ఉచి త కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చే సి,వైద్య పరీక్షల అనంతరం ఇక్కడే ఆప రేషన్లు చేయడం సంతోషంగా ఉందన్నా రు.ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదా పు150 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నయమున్నిసాబి,కంటి వైద్య శిబిరం దాతలు చిట్టెం హనుమాన్ ప్రసాద్,శాం తి,కర్నూల్ ఇరిగేషన్ అధికారి కృష్ణా నా యక్,చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి కోఆర్డినేటర్సఅరులు,నీరంజాన్,సీని యర్ లెక్చరర్ వీరేశప్ప,టిడిపి నాయ కులు సాంబశివారెడ్డి,తుగ్గలి నాగేంద్ర, ప్రమోద్ కుమార్ రెడ్డి,వెంకటపతి,లోక్ నాథ్,యువస్పందన సొసైటీ అధ్యక్ష, ఉ పాధ్యక్షులుసురేంద్ర,లక్ష్మన్న,సెక్రటరీ నా గరాజు,సభ్యులు మధు,రమేష్,గిరిష్ , వాలంటీర్లు,ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవం 140 వ మే డే జయప్రదం చేయండి...!!

సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు



**నందికొట్కూరు ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ కార్మికుల దినోత్సవం140వ మే డే ను జయప్రదం చేయాలని సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు.ప్రపంచ కార్మికుల దినోత్సవం140 వ మేడే సందర్భంగా ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలకు గురువారం నాడు స్థానిక వినోద్ మిశ్రా కార్యాలయంలో చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ140 వ మే డే వేడుకల సందర్భంగా మే 1 రేపు జరగబోయే వేడుకలలో మహిళలు ప్రత్యేకంగా ఎరుపు రంగుతో కూడిన చీరలను ధరించి ర్యాలీలో పాల్గొనాలని సూచించారు.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని అంగన్వాడీ,ఆశ,మధ్యాహ్నం భోజనం,ఉపాధ్యాయ,హాస్పటల్లో రంగంలో పోలీస్,విమానం,ఆటో రంగాల్లో,డ్రైవర్ గా,పని చేస్తూ సమాజంలో అవమానాలు భరిస్తూ ముందుకు వెళ్తున్నారని చట్టసభల్లో 33 %శాతం రిజర్వేషన్ ఎప్పుడు అమలైన ఇప్పటికీ పార్లమెంటులో నోచుకునే పరిస్థితి ఉందన్నారు.అందువలన మహిళలు 33% రిజర్వేషన్ కోసం మహిళల రక్షణ కోసం ఉద్యోగ కార్మిక రంగంలో పనిచేస్తున్న చోట ఎన్నో అవమానాలు జరుగుతున్నందున వాటిని ఎదుర్కొని సమాజంలో ముందు ఉండాలని ఇన్ని చట్టాలు ఉన్న నేటికీ మహిళ పైన అత్యాచారాలు దౌర్జన్యాలు హత్య చేయడం నేటి ప్రపంచంలో జరుగుతుందన్నారు.అందువలన మహిళలు చెందే చైతన్యమై మహిళల ఉద్యోగ కార్మిక హక్కుల కొరకు పోరాటాల్లో ముందుండాలని రేపు జరిగే140 వ మే డే కార్యక్రమంలో మహిళలతో పాటు ఉద్యోగ కార్మికులు,స్కీమ్ వర్కర్లు,అంగన్వాడి,ఆశ,మధ్యాహ్నం భోజనం,భవన నిర్మాణ కార్మికులు,ఆటోరంగం,హమాలీలు,రైతులు,కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు,పార్టీ సభ్యులు తాలూకా నాయకులు,జిల్లా నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,శుక్రవారం స్థానిక నందికొట్కూరు జై కిసాన్ పార్కులో బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఎరుకలి సర్టిఫికేట్ తో టీచర్ ఉద్యోగం చేస్తున్న గోవింద రాజులుపై నందికొట్కూరు తహశీల్దార్ విచారణ-బహుజన టీచర్స్ ఫెడరేషన్....!!

నందికోట్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మేదరి కమ్యూనిటికి చెందిన తుమ్మల.గోవింద రాజులు అడ్మిషన్ రిజిస్టర్లో అడ్మిషన్ నం :7761 టాంపరింగ్ చేసిన హెచ్.ఎం....!!

నందికోట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేదరి కమ్యూనిటికి చెందిన తుమ్మల.గోవింద రాజులు అడ్మిషన్ రిజిస్టర్లో అడ్మిషన్ నం :5205 టాంపరింగ్ చేసిన ప్రిన్సిపాల్....!!

మేదరి కమ్యూనిటి నుండి తుమ్మల.గోవిందరాజులు ఎస్.టి ఎరుకలిగా మార్పిడి చేయించుకొని తిమ్మసారి.గోవింద రాజులుగా చలామణి....!!

నందికోట్కూరు ఎం.ఆర్.ఓ కార్యాలయ స్టాంపు కలిగిన ఎస్.టి ఎరుకలి సర్టిఫికేట్ సంపాదించిన టి.గోవింద రాజులు....!!

ఎస్టి కోటాలో 2000 డి.ఎస్.సి ద్వారా సెకండ్ గ్రేడ్ టీచర్ గా ఉద్యోగం....!

24.09.2020 తేదిన ఆధారాలతో పిర్యాదు చేసిన బహుజన టీచర్స్ ఫెడరేషన్....!!

18.02.2021తేదిన విచారణ చేసి నివేదిక సమర్పించిన తహసీల్దార్ వెంకటేష్ నాయక్,యం.ఈ.ఓ,సుభాన్....!!

నందికోట్కూరు స్కూల్ మరియు కళాశాల రికార్డులు,ఎం.ఆర్.ఓ ఆఫీసులో కుల ధృవీకరణ పత్రం చూసి చర్యలు తీసుకోవాలని 18.01.2022 తేది న,ఆదేశించిన అప్పటి కలెక్టర్,కోటేశ్వరరావు....!!

నందికొట్కూరు తహశీల్దార్ కార్యాలయంలో మరొకమారు విచారణ. ...!!

తక్షణమే తిమ్మసారి.గోవింద రాజులుపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన జిల్లా అధ్యక్షులు కె.సతీష్ కుమార్ వివరాల్లోకి వెళితే....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికోట్కూరు గ్రామ నివాసి,మేదరి బి.సి కమ్యూనిటికి చెందిన తుమ్మల.శేషయ్య కుమారుడు తుమ్మల.గోవింద రాజులు నందికోట్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ నుండి10వ తరగతి వరకు చదివిన తరువాత నందికోట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన తరువాత,స్కూల్ అడ్మిషన్ రిజిస్టర్లో అడ్మిషన్ నం :7761ను మరియు జూనియర్ కాలేజి అడ్మిషన్ రిజిస్టర్లో అడ్మిషన్ నం :5205ను స్కూల్ హెచ్.ఎం మరియు కాలేజి ప్రిన్సిపాల్ తో కలిసి రెండు చోట్ల అడ్మిషన్ రిజిస్టర్లు టాంపరింగ్ చేయించుకొని తన మేదరి బి.సి కమ్యూనిటిని ఎస్.టి ఎరుకలిగా మార్పిడి చేయించుకొని తిమ్మసారి.గోవిందరాజులుగా చలామణి అవుతూ,నందికోట్కూరు ఎం.ఆర్.ఓ కార్యాలయ స్టాంపు కలిగిన ఎస్.టి ఎరుకలి సర్టిఫికేట్(మాన్యువల్)సంపాందించి,అడ్డదారిలో ఎస్టి కోటాలో 2000 సంవత్సరం డి.ఎస్.సి ద్వారా సెకండ్ గ్రేడ్ టీచర్ గా ఉద్యోగం పొదారని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె.సతీష్ కుమార్ తెలిపారు.జిల్లా అధ్యక్షులు కె.సతీష్ కుమార్ మాట్లాడుతూ మేదరి బి.సి కమ్యూనిటికి చెందిన తుమ్మల.గోవింద రాజులు తన కులం ఇంటి పేరు మార్చుకొని ఎస్టి కోటాలో అడ్డదారిలో ఉద్యోగం పొందారని సమాచారం సేకరించి కర్నూలు కలెక్టర్,రాష్ట్ర,జిల్లా విద్యాశాఖాధికారులకు ఆధారాలతో పిర్యాదు చేయగా,వారు అప్పటి కర్నూలు తహసీల్దార్ వెంకటేష్ నాయక్,అప్పటి పగిడాల యం.ఈ.ఓ సుభాన్ లతో విచారణ చేయించారని తెలిపారు.విచారణ చేపట్టిన అధికారులు నందికోట్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల,నందికోట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రికార్డులు పరిశీలించి అక్కడ ఉన్న అడ్మిషన్ రిజిస్టర్లు టాంపరింగ్ అయినట్లు గుర్తించి తమ నివేదికను 18.02.2021న కర్నూలు కలెక్టర్ కు సమర్పించారని తెలిపారు.అప్పటి కలెక్టర్ కోటేశ్వరరావు నివేదిక ఆధారంగా నందికోట్కూరు స్కూల్ మరియు కళాశాల రికార్డులు,ఎం.ఆర్.ఓ ఆఫీసులో కుల ధృవీకరణ పత్రం చూసి చర్యలు తీసుకోవాలని 18.01.2022న ఆదేశాలు జారీచేసి నేటికి ఐదు సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరొకమారు నంద్యాల జాయింట్ కలెక్టర్ కొల్లబత్తుల.కార్తీక్ కు పిర్యాదు చేయగా,నందికొట్కూరులో మరొకమారు విచారించి పూర్తి స్థాయి రిపోర్టు ఇవ్వాలని తహశీల్దార్ శ్రీనివాసులుకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.అందులో భాగంగా నేడు నందికొట్కూరు తహశీల్దార్ కార్యాలయంలో మరొకమారు విచారణ చేపట్టారని అందరిని నుండి రికార్డులు సేకరించారని తెలిపారు.అక్రమంగా జీతాలు చెల్లిస్తూ ప్రజాధనం వృధా చేయడం తగదని,తక్షణమే తిమ్మసారి.గోవింద రాజులుపై చర్యలు తీసుకోవాలని,అర్హులకు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.

## శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి అష్టమ (8వ) వార్షికోత్సవ మహోత్సవాలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం



**జగ్గంపేట, ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** అమ్మలుగన్న అమ్మ, ముగ్గురమ్మల మూలపుటమ్మ, శ్రీశ్రీశ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి 8వ వార్షికోత్సవ మహోత్సవాలు రాజమండ్రి రోడ్ లోని హై స్కూల్ వద్దగల సోమల అమ్మవారి ఆలయం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ గారికి ఆలయ కమిటీ సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముమ్మిడివరపు లలిత్ బాబు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

కార్యక్రమాల వివరాలు:

- 29-04-2026, బుధవారం సాయంత్రం 4:00 గం.: గరగల నృత్య ప్రదర్శన
- 30-04-2026, గురువారం సాయంత్రం 4:00 గం.: గరగల నృత్య ప్రదర్శన
- 01-05-2026, శుక్రవారం ఉదయం 6:00 గం.: అమ్మవారికి విశేష అలంకరణ, కుంకుమ పూజలు. అమ్మవారు 66వ షష్టిపూర్తి చేసుకొని 67వ షష్టిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మహావైశాఖ పౌర్ణమి హోమం.
- ఉదయం 8:00 గం.: "అఖండ మహా సౌభాగ్యవ్రతము" - భక్త మహిళలచే సామూహిక కుంకుమ పూజలు
- 01-05-2026, శుక్రవారం సాయంత్రం 4:00 గం.: "జాతర" - గరగల నృత్య ప్రదర్శన, చెండా వాయిద్యాలు, కాళికా నృత్య ప్రదర్శనలు, గోవిందా నృత్య ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుంది.
- 06-05-2026, బుధవారం ఉదయం 10:00 గం.: ఆలయం వద్ద "గొప్ప అన్నప్రసాద వితరణ" కార్యక్రమం నిర్వహిస్తున్నాము

గమనిక: పూజలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావలసినదిగా కోరడమైనది. పూజకు కావలసిన సామాన్లు: పసుపు, కుంకుమ, అగరవత్తులు, హారతి కర్పూరం, తమలపాకులు, చెక్కలు, అరటిపండ్లు, కొబ్బరికాయలు, గంధం, విడి పువ్వులు, జాకెట్టు ముక్క, గాజులు, బియ్యం, బెల్లం, దీపారాధన కుంది, వత్తులు, ఆవు నెయ్యి తదితర వస్తువులు మీరే తీసుకురావాలి.

ఆలయ పురోహితులు:

శ్రీ తేజోమూర్తుల వెంకట్రావు శర్మ (బాబ్జి) గారు - 98481 77161

శ్రీ తేజోమూర్తుల రవి ప్రసాద్ శర్మ గారు - 80740 89389

ఇట్లు, ఆలయ కమిటీ

పాలచర్ల నాగేంద్ర చౌదరి - 81420 63333

ముమ్మిడివరపు లలిత్ బాబు - 98498 47655

భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ కోరుతోంది.

## దూలం వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు,ఏప్రియల్ 30(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు మండలం చెముడులంక శ్రీకృష్ణ దేవరాయ కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి జరిగిన దూలం వారి వివాహ వేడుకలో పాల్గొని సత్య మణికంఠ హరీష్ వెడ్స్ నవ్యశ్రీసత్య నూతన వధువరులను ఆశీర్వదించి, దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రపురం నియోజకవర్గ అబ్జర్వర్ కర్రి నాగిరెడ్డి. ఈ కార్యక్రమంలో దూలం సత్తిబాబు,చెముడులంక మాజీ సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి నెక్కంటి బుజ్జి,చల్లా సుధీర్ కుమార్,ఎలుగుబంట్ల సాయిబాబు,ఎలుగుబంట్ల బూరయ్య,సామంతుల నాని,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,శ్రీపతి వీర్రాజు,రావూరి శివ,నార్గని సెంథిల్ కుమార్,గుబ్బల ప్రసాద్, ఏడిద మెహర్, సుంకర కామరాజు, కటారి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల క్షేత్రం- భక్తి,శిల్పకళల అద్భుత సంగమం- స్వామివారిని దర్శించుకున్న సామాజిక సేవకుడు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆధ్యాత్మికతకు,అద్భుత శిల్పకళకు నిలయమైన కలియుగ వైకుంఠం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని సామాజిక సేవకుడు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.గురువారం ఆలయానికి చేరుకున్న ఆయన,కుటుంబ సమేతంగా స్వామివారి సేవల్లోపాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం గుజ్జుల. గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని,ముఖ్యంగా అన్నదాతల అభివృద్ధి,సాగునీటి సౌకర్యాలు మెరుగుపడి రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.సమాజానికి మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన వివరించారు.శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో తమ కుటుంబం ఈ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుందని,సమాజ సేవ మరియు రైతు సంక్షేమమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.కుటుంబ సభ్యులందరూ సంప్రదాయ వేషధారణలో గోవింద...గోవింద...నామస్మరణతో భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.తిరుమలలోని ప్రకృతి సోయగాలు,పవిత్ర వాతావరణం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,టీ.టీ.డీ అందిస్తున్న వసతులు,అన్నప్రసాద వితరణ మరియు ఆలయ నిర్వహణ తీరును వారు కొనియాడారు.ఈ పవిత్ర యాత్ర తమ కుటుంబంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని,ఐక్యతను నింపిందని,ఈ క్షణాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని గుజ్జుల.గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వాలు, బ్యాంకులు మంచి చేయూతనందిస్తున్నాయి : ప్రత్తిపాటి

డ్వాక్రా సంఘాలు ఆర్థిక ప్రగతి దేశానికే గర్వకారణం..

చంద్రబాబు మానసపుత్రికలు డ్వాక్రా సంఘాల పనితీరుపై సర్వత్రా ప్రశంసలు..

డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మొదటి మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ యడ్లపాడులో ఏర్పాటు కావడం సంతోషకరం

కోటి 40లక్షల వ్యయంతో జిల్లాలో మొదటి మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరిగింది : ఎంపీ లావు

భవిష్యత్ లో ఈ తరహా యూనిట్ మండలానికి ఒకటి వచ్చేలా చూస్తాం










**చిలకలూరిపేట ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం సహాయక సంఘ మహిళల ఆర్థికాభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్నాయని, వారి ఆర్థికాభివృద్ధికి చేయూత నందిస్తున్నాయని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయల సహకారంతో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో నిర్వహించే మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందన్నారు. యడ్లపాడు మండలం చెంగిజ్ ఖాన్ పేటలో సెర్ఫ్ ఆధ్వర్యంలో ఎస్.బీ.ఐ ఆర్థిక సహకారంతో ఏర్పాటు కానున్న మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ కు ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.

**చంద్రబాబు మానసపుత్రికలు దేశానికే గర్వకారణంగా నిలిచాయి. ప్రత్తిపాటి.**

చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా సంఘాలు నేడు దేశానికే గర్వకారణంగా నిలిచాయని, అంచెలంచెలుగా తమ ఆర్థిక ఉన్నతికి వారు చేస్తున్న కృషి నిజంగా అభినందనీయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం బ్యాంకులు రుణాలు అందించడంలో ఉదారంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నేడు యడ్లపాడు మండలంలో తొలి మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. దీంతో పాటు కట్టుబడివారిపాలెం, బుక్కాపురం, చిలకలూరిపేట పట్టణంలో కూడా ఈ తరహా యూనిట్స్ ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. మునగాకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుతో మునగ రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందన్నారు. ఎకరాకు రూ.లక్షకు పైబడి ఆదాయం వస్తుందన్నారు. రైతులతో పాటు, డ్వాక్రా మహిళలకు ఉపయోగపడే ప్రాసెసింగ్ యూనిట్లను వీలైతే భవిష్యత్ లో గ్రామానికొకటి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వాలతో పాటు బ్యాంకులు కూడా మహిళల ఆర్థిక ఉన్నతికి తమవంతు చేయూత నందిస్తున్నాయని, బ్యాంకు రుణాల చెల్లింపులో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు.

**డ్వాక్రా మహిళల భాగస్వామ్యంతో మండలానికో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం : ఎంపీ లావు**

మునగ ఆకుతో ఎనలేని ప్రయోజనాలు లభిస్తాయని, రూ.1కోటి 40 లక్షలతో జిల్లాలో మొదటి మునగ ఆకు ప్రాసెసింగ్ యూనిట్ కు శంకుస్థాపన చేశామని, తొలి దశలో మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటుచేసి, అవి విజయవంతమైతే వాటి సంఖ్య మరింత పెంచుతామని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయంతో పాటు.. డ్వాక్రా మహిళల భాగస్వామ్యంతో ఈ తరహా ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయడంతో పాటు, ఉత్పత్తుల తయారీ, విక్రయ నైపుణ్య శిక్షణను కూడా అందిస్తున్నామని ఎంపీ చెప్పారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులతో పాటు, ప్రాంతాలను బట్టి తయారయ్యే ఇతర ఉత్పత్తులు, వస్తువులకు కూడా తగిన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. చిలకలూరిపేట పట్టణంలో ఫర్నీచర్ తయారీ, మార్కెటింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరినట్టు ఎంపీ చెప్పారు. అదేవిధంగా భవిష్యత్ లో జిల్లాలోని 28 మండలాల్లో ఈ తరహా యూనిట్ల ఏర్పాటు జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంలో భాగంగా త్వరలోనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రంలో ఏర్పాటైన యూనిట్లను పరిశీలించి, డ్వాక్రా సభ్యులతో మాట్లాడతారని లావు తెలిపారు. ఈ ప్రాంత మునగ రైతులు ఇకపై ఆకుని కూడా అమ్ముకొని లబ్ది పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మదన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, పోపూరి వెంకయ్య, తులావ మాణిక్యాలరావు, యినాదుల భాస్కర్, దుర్గారావు, ఆంజనేయులు, వెంకట్రావు, డిఆర్డిఓ పిడి ఝాన్సీ రాణి, సిబిఐ ఆర్ఎం, యడ్లపాడు మండల ఎమ్మార్వో, ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఆధ్యాత్మిక చైతన్యం: భక్తిశ్రద్ధలతో ముగిసిన 'ఒక్కరోజు బైబిల్ తరగతులు'

ముఖ్య వక్తగా విచ్చేసిన ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ కె. సత్య వేద సాగర్





**జగ్గంపేట, ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట మండల కేంద్రంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లాయి. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని షాదీ ఖానా ఫంక్షన్ హాల్‌లో 'క్రైస్ట్ చర్చ్' ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్కరోజు బైబిల్ తరగతులు అత్యంత భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో జరిగాయి. ఈ కార్యక్రమానికి జగ్గంపేట క్రైస్ట్ చర్చ్ ప్రతినిధి బ్రదర్ కె. అభి పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ?విశ్వాసమే క్రైస్తవ్యానికి పునాది: బ్రదర్ కె. అభి ?తొలి వర్తమానాన్ని అందించిన బ్రదర్ కె. అభి 'విశ్వాసం' అనే అంశంపై లోతైన వివరణ ఇచ్చారు. క్రైస్తవ్యంలో విశ్వాసం, నమ్మకం అనేవి అత్యంత ప్రాముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు. "మనం విశ్వాసులమని పిలవబడుతున్నామంటే, దేవుని యందు సంపూర్ణ నమ్మకం కలిగి ఉన్నామని అర్థం. అదృశ్యమైనవి ఉన్నాయని నమ్మడమే నిజమైన విశ్వాసం. మరణానంతరం పరలోక ప్రాప్తి కలగాలన్నా, దైవ నిరీక్షణతో కూడిన జీవితం గడపాలన్నా అచంచలమైన విశ్వాస స్థితి అవసరం," అని ఆయన బోధించారు. యేసుక్రీస్తు భూమిపై ఉన్న కాలంలో మనుషుల విశ్వాస స్థితిని చూసి కొన్నిసార్లు ఆనందించారని, విశ్వాసం లేనప్పుడు బాధపడ్డారని చెబుతూ.. విశ్వాస స్థాయిని మెరుగుపరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దైవ బోధనలతోనే మానసిక ప్రశాంతత డాక్టర్ కె. సత్య వేద సాగర్ ?చాగల్లుకు చెందిన ప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త, డబ్ల్యూ.డబ్ల్యూ (ఔ.ఔ) మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ కె. సత్య వేద సాగర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనిషి పాప విముక్తుడై వెలుగులోకి రావాలనే ఉద్దేశంతోనే దేవుడు గొప్ప త్యాగం చేశారని వివరించారు. బైబిల్ బోధనలను అనుసరించడం ద్వారా క్రమశిక్షణతో కూడిన జీవనం సాధ్యమవుతుంది. అలజడితో కూడిన నేటి సమాజంలో దైవ వాక్యం ద్వారానే నిజమైన మానసిక ప్రశాంతత లభిస్తుంది. తోటి వారిని ప్రేమించడం, సన్మార్గంలో నడవడమే క్రైస్తవ్యం యొక్క పరమార్థమని ఆయన పేర్కొన్నారు. తరలివచ్చిన విశ్వాసులు ?ఈ ఆధ్యాత్మిక సదస్సులో జగ్గంపేటతో పాటు పరిసర ప్రాంతాల నుండి క్రైస్తవ విశ్వాసులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దైవ సందేశాలతో పాటు, భక్తి గీతాలతో ఫంక్షన్ హాల్ అంతా ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బ్రదర్ కె. అభి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జి.మాడుగులలో పదో తరగతిలో 35 శాతం ఉత్తీర్ణత



**జి.మాడుగుల. ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):**మండలంలో పదో తరగతి పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. మొత్తం 12 పాఠశాలల్లో 562 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 197 మంది ఉత్తీర్ణత సాధించి 35 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ఈ ఫలితాల్లో గురుకుల పాఠశాలకు చెందిన సాగేని నాని 512 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. జి.మాడుగుల ఆశ్రమ పాఠశాల--1కు చెందిన వంతల సుబ్బారావు 483 మార్కులతో రెండో స్థానంలో నిలవగా, ఆశ్రమ బాలుర పాఠశాల--2కు చెందిన గొల్లూరి రాజు 459 మార్కులు సాధించి మూడో స్థానం పొందాడు. విజేత విద్యార్థులను ఎటిడబ్ల్యువో నాగ శిరీష, ఎంఈవో బాబురావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎస్.ఎస్.సి ఫలితాల్లో 'ప్రతిభ మోడల్ స్కూల్' లో ఘన విజయం




**పత్తికొండ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** 2025-26 విద్యాసంవత్సరం పదవతరగతి (ూ.ూ.జ) ఫలితాల్లో స్థాని క ప్రతిభ మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజయ దుందుభి మోగించారు.కార్పొరేట్ పాఠశాలల ఫలితాలను సైతం అధిగమిస్తూ ఈ పాఠశాల విద్యార్థులు భారీ మార్కు లతో మెరిశారు.?అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులు ?పాఠశాల విద్యార్థులు అ త్యధికంగా 600 మార్కులకు గాను 57 0కి పైగా మార్కులు సాధించి రికార్డు సృష్టించారు.టాపర్ల వివరాలు ఇలా ఉ న్నాయి:విద్యార్థి పేరు మార్కులు (600 కి) హాల్ టికెట్ నంబర్ శెట్టి పావని(ూ. ూ ఖ జ ఖ అ అ ) (573)2621133604.కె.ప్రవీ ణ్ కుమార్ (ఖూతీఖజవవఅ ఖబఖుతీ)(57 3 2621134108.యం.మహి మంజరి (వీ.ఝుప్త్రఅ ఝుఅయితీఅ)(566) 2621133 446.హెచ్. పల్లవి (ఌఖుశ్రీశ్రీఖజఅ) (562) 2621134092.కె.హిమ వర్షిణి (ఖ.ఎఅ ఝ ఝుతీంప్త్రఅఅఅ)(560)వీరితో పాటు కె. రంగస్వామి(548)డి.ఖదీర్ (546), పి. ఇమ్రాన్ ఖాన్ (540)కె.రాజేష్ (529) పి.నబీ రసూల్ (520)ఎ.అనోష్ బాబు (503)ఎన్.చక్రి (502) తదితరులు ఉత్త మ ఫలితాలు సాధించారు.?యాజమా న్యం హర్షం తెలియజేసారు ?విద్యార్థుల ఈ ఘన విజయం పట్ల పాఠశాల డైరెక్ట ర్ డాక్టర్ యం.అరుణాచలం రెడ్డి మరి యు కరస్పాండెంట్ సి.వి.శ్రీదేవి సంతో షం వ్యక్తం చేశారు.విద్యార్థుల కఠోర శ్ర మ,తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యా యుల నిరంతర కృషివల్లే ఈఫలితాలు సాధ్యమయ్యాయని వారుపేర్కొన్నారు. ఉపాధ్యాయ బృందం విజేతలకు శుభా కాంక్షలు తెలియజేశారు.తమ పిల్లల అ ద్భుత ప్రదర్శన పట్ల తల్లిదండ్రులు హ ర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమా న్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న షేక్. సుహానా అసిఫా

ప్రైవేటు ఉపాధ్యాయుడు, షేక్. అబ్దుల్ గని కుమార్తె

రహమత్ నగర్ ప్రాంత విద్యార్థి



**చిలకలూరిపేట ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** కలలు కనండి ఆ కలలను సాకారం చేసుకోండి అన్న అబ్దుల్ కలాం మాటలను ఆ విద్యార్థి నిజం చేసింది. శ్రమ నీ ఆయుధం అయితే, విజయం నీ బానిస అవుతుంది అన్న నానుడిని గుర్తుకు తెచ్చుకొని విజయం సొంతం చేసుకుంది. గురువారం ప్రకటించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించిన పెదనందిపాడు రోడ్డులోని వికాస్ స్కూల్ విద్యార్థి షేక్.సుహానా ఆసిఫా పట్టణంలో ప్రథమ స్థానాన్ని పొందింది. పట్టణంలోని రహమతనగర్ ప్రాంతానికి చెందిన షేక్ అబ్దుల్ గని, షేక్ షర్మిల కుమార్తె కాగా, తండ్రి ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. కష్టపడే తత్వం, నిజాయితీ లాంటి శ్రమ, స్పష్టమైన లక్ష్యం, ఒక మంచి ప్రణాళిక, నిరంతరం నేర్చుకోవడం, పాజిటివ్ మైండ్ సెట్ ఆ విద్యార్థికి ముఖ్య సాధనాలు అనేవి అయ్యాయి. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు అలాగే పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది'లో సర్కారు పాఠశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు



**యర్రగొండపాలెం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. గురువారం వెలుబడిన ఫలితాలలో యర్రగొండపాలెంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 10వ తరగతిలో 182 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 130 మంది పాసయ్యారు.72% శాతం ఉత్తీర్ణత సాధించారు. 587/600 మార్కులతో షేక్ ఆర్షియా ప్రభుత్వ పాఠశాలలో మండలం ప్రధానమా స్థానం,581/600 మార్కులతో జి వెంకట నాగలక్ష్మి మండలంలోని దివ్యప్రథమ స్థానం,577/600 మార్కులతో లింగం భవ్యశ్రీ మండలంలో మూడవ స్థానం మార్కులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాసిం తెలిపారు. సర్కార్ పాఠశాలలో సత్తా చాటిన విద్యార్థులను విద్యాశాఖ అధికారులు పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పి ఆంజనేయులు,మల్లు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాసిం,ఎస్ఎంసీ చైర్మన్ రసూలాఖాన్, వైస్ చైర్మన్,పాఠశాలల సిబ్బంది. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ లక్ష్మీ నృరసింహ కళ్యాణం





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** నృరసింహ జయంతి నీ పురస్కరించుకొని ఈ దినం భక్త వరదుని శ్రీలక్ష్మీ నృ రసింహ స్వామి వారి కళ్యాణాన్ని తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారులి. ఉదయం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్షేన ఆరాధన శ్రీ లక్ష్మీ నరసింహ ల స్వామి వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి ప్రసాద్ స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ ,నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కళ్యాణంకు శ్రీమతి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఒక్కరే ఆర్థిక సహాయం అందిచారు

## పదవ తరగతి పరీక్షలలో అద్భుత ప్రతిభ కనపరిచిన ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు

మండల టాపర్ గా 564 మార్కులు సాధించిన మనీ కుమారి.



**తుగ్గలి ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** రాతన గిరిజన బాలికల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థినిలు అద్భుత ప్రతిభ కనబరిచారు. 10 పరీక్షల్లో పాఠశాల విద్యార్థినిలు మొత్తం 89.47 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సంవత్సరం 19మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 17మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో భాగంగా, పాఠశాలకు చెందిన మనీ కుమారి మండల స్థాయి టాపర్‌గా నిలిచి 564 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె ప్రతిభకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిలకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన బోధన అందించడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం బుట్ట రోజా రాణి మాట్లాడుతూ, విద్యార్థినిల కృషి, ఉపాధ్యాయుల సమన్వయం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల విద్యార్థినిల విజయాన్ని గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.

## సిద్దార్థ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

రికార్డు స్థాయి ఫలితాలతో మరోసారి మెరిసిన సిద్దార్థ పాఠశాల




**పుల్లల చెరువు ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామంలో ఉన్న సిద్దార్థ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. జిల్లా స్థాయిలో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, ఈ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రికార్డు స్థాయి మార్కులు సాధించడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం కలిసి వచ్చిన ఫలితమే ఈ ఘన విజయం అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్రమశిక్షణతో శ్రమించడంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ప్రత్యేకంగా ఇద్దరు విద్యార్థులు 586 మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలవడం విశేషం. ఇతర విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. గత సంవత్సరాలతో పోలిస్తే ఈసారి ఫలితాల్లో గణనీయమైన పురోగతి కనిపించిందని పాఠశాల వర్గాలు వెల్లడించాయి.విద్యార్థుల విజయోత్సాహం పాఠశాల ప్రాంగణంలో స్పష్టంగా కనిపించింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.గ్రామస్థులు కూడా ఈ విజయాన్ని హర్షిస్తూ, సిద్దార్థ హైస్కూల్ మండలంలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా మంచి పేరు తెచ్చుకుంటోందని అభిప్రాయపడ్డారు. విద్యారంగంలో నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గొలుగొండ మండలంలో పదో తరగతి ఫలితాల సందడి: 94.39 శాతం ఉత్తీర్ణత

-మండలంలో అమ్మాయిలదే పైచేయి

-మండల టాపర్ ఏఎల్ పురం హైస్కూలు విద్యార్థిని యలమంచిలి చైతన్య

-ద్వితీయ స్థానంలో ఏఎల్ పురం, కొత్తమల్లంపేట విద్యార్థులు





**గొలుగొండ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాలు విశేషంగా నిలిచాయి. మొత్తం 94.39 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో ఓ.సత్యనారాయణ గురువారం వెల్లడించారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలు 96.51 శాతంతో అద్భుత ప్రతిభ కనబరిచి ముందంజలో నిలిచారు. మండలంలో మొత్తం 555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 522 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫెయిల్ అయిన 31 మంది విద్యార్థులు నిరుత్సాహపడకుండా సప్లమెంటరీ పరీక్షల్లో విజయం సాధించాలని ఎంఈవో సూచించారు.

**మండలంలో మెరిసిన ప్రతిభావంతులు:** ఏఎల్ పురం జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన యలమంచిలి చైతన్య 575 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. అదే పాఠశాలకు చెందిన సిహెచ్. హేమశ్రీ మరియు కొత్తమల్లంపేట జెడ్పి హైస్కూలుకు చెందిన గొల్లు తన్విక 574 మార్కులతో సంయుక్తంగా రెండో స్థానాన్ని సాధించారు. ఏఎల్ పురం హైస్కూలు విద్యార్థి ఎం. ఉమా జస్వంత్ 567 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. మరిన్ని ఉన్నత చదువులు చదివి, పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పెన్షన్ పంపిణీపై కమిషనర్ ఆదేశాలు- సచివాలయ సిబ్బందికి మార్గదర్శకాలు...!!




**నందికొట్కూరు ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు మున్సిపాలిటీ లో శు క్రవారం నిర్వహించనున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మునిసిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కమిషనర్ కార్యాలయంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందికి పలు కీలక సూచనలు అందించారు.పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పంపిణీ చేపట్టాలని,కార్యక్రమాన్ని సమయానికి పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు.ముఖ్యంగా వృద్ధులు,వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.అదేవిధంగా సర్వీసులకు సంబంధించిన పనులను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రతి సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని పేర్కొన్నారు.ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారి రంగస్వామి,మేనేజర్ స్నృహలతతో పాటు సంబంధిత అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 10 వ తరగతి పరీక్షల్లో బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థుల విజయ దుందుభి

యర్రగొండపాలెం మండలం లో బ్రిలియంట్ హైస్కూలు కు మొదటి స్థానం

589 మార్కులతో సత్తా చాటి మండలం ఫస్ట్ సాధించిన మెహతాబ్






**యర్రగొండపాలెం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** పదవ తరగతి ఫలితాల్లో యర్రగొండపాలెం బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని,విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ఒక ప్రకటనలో తెలిపారు.స్కూల్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే మెహతాబ్ అనే విద్యార్థిని 589 మార్కులతో యర్రగొండపాలెం మండలం లో ప్రథమ స్థానంలో నిలిచిందని,లావణ్య 581,శ్రావణి 578,శర్వాని 568,లోకేష్ రెడ్డి 556,విష్ణు వర్ధన్ 533,ప్రసన్న 526,శివారెడ్డి 512 అనే విద్యార్థులు అత్యున్నత మార్కులతో ఉత్తమ ప్రతిభను చూపారని అన్నారు. .బ్రిలియంట్ హైస్కూలు స్థాపించిన మొదటి సం. లో నే తక్కువ మంది విద్యార్థులతో మండలం లో నే మొదటి స్థానం లో నిలిచామని అలాగే 500 మార్కులకు పైగా అనేక మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు.ఈ విజయంలో సహకరించిన విద్యార్థిని,విద్యార్దులకు,తల్లిదండ్రులకు,ఉపాధ్యాయ సిబ్బంది కి కుల్లాయప్ప ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటడం అభినందనీయం,ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు,ఏప్రియల్ 30(అఖండ భూమి న్యూస్):**కూటమి ప్రభుత్వం తీసుకున్న మెరుగైన చర్యలతో గురువారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చూపారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆనందం వ్యక్తం చేశారు. పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపి రాణించిన విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. నియోజకవర్గంలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన ఆలమూరు మండలం బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని వి గాయత్రి (592), కొత్తపేట మండలం వానపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె త్రిమూర్తులు రమ్య(588), తొత్తుపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి మౌనిక (584), ఆత్రేయపురం మండలం మహాత్మా గాంధీ ఎయిడెడ్ హై స్కూల్ విద్యార్థిని కె శైలు (584)లను ప్రత్యేకంగా అభినందించారు.వాడపాలెం ఎమ్మెల్యే గారి కార్యాలయం వద్ద తనను కలిసిన వానపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె త్రిమూర్తులు రమ్యను ఆశీర్వదించి, ఆమెను సత్కరించి స్వీట్ బాక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఉపాధ్యాయులకు సైతం శుభాకాంక్షలు తెలియజేసారు.

## పదో తరగతి ఫలితాల్లో..రెయిన్బో స్కూల్ విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు



**యర్రగొండపాలెం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని రెయిన్బో ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.ఒంగోలు అఖిలారెడ్డి 600 కి 585 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ గా నిలిచింది.ఆలాగే ఎన్ పవన్ 567,ఎన్ ధనలక్ష్మి 558, కృష్ణ కుమార్ 536, 500 పైగా మార్కులు సాధించిన 10 మంది విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను స్కూల్ చైర్మన్, ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, కరస్పాండెంట్ దొంతా కిశోర్ గౌడ్, ప్రిన్సి పాల్ దొంతా నిఖిలా కిరణ్ అభినందించారు.

## "పది" ఫలితాల్లో ప్రతిభ చాటిన శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులు

582 మార్కులతో పి దేవశ్రీకి మండలంలో మూడో స్థానం

16 మంది విద్యార్థులకి 550 కి పైగా మార్కులు

22 మంది పరీక్షలు రాస్తే 21 మంది ఉత్తీర్ణత

కరస్పాండెంట్ దాసం శేషారావు



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులు మరోసారి అద్భుత ఫలితాలతో తన ప్రతిభను చాటుకుంది.పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల 95 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం.పి దేవిశ్రీ 582 మార్కులతో మండలంలో 3వ స్థానంతో విశేష ప్రతిభ కనబరిచింది.అదే విధంగా పాఠశాల నుండి 22 మంది పరీక్షలు వ్రాయగా 21 మంది ఉత్తీర్ణత సాధించారు.16 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ దాసం శేషారావు విద్యార్థులను అభినందిస్తూ వారి కష్టానికి ఇది తగిన ఫలితమని పేర్కొన్నారు.విద్యార్థుల విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.శ్రీ ప్రతిభ విద్యాలయలో క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం,నాణ్యమైన బోధన,నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ,ఏవో పి నాగేశ్వరరావు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాగే ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయులు జె వీరాస్వామి జె శివాజీ అభినందించారు

# ' పదవతరగతి ' ఉత్తీర్ణతలో గతం మిన్న ప్రస్తుతం సున్నా!

తల్లిదండ్రులు అధికార్లు ఆందోళన ..

21.17 శాతం మాత్రమే దక్కటంతో సర్వత్రా అసంతృప్తి.

దశాబ్దకాలంగా ఎన్నడూ లేని రిజల్ట్ రావటంతో జిల్లా అధికార్లు సైతం అసంతృప్తి.






**కొయ్యూరు, అల్లూరి జిల్లాఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** గత కొన్నేళ్లుగా ఎన్నడూ లేని ఫలితాలు చూసిన వారంతా తీవ్ర నిరాశ, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేవలం 21.17 శాతం మాత్రమే దక్కటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు మండలం లో ఈ ఏడాది పది పరీక్షలకు 411 మంది విద్యార్థులు హాజరు కాగా, కేవలం 87 మందే ఉత్తీర్ణత చెంది 324 మంది విద్యార్థులు పరీక్షలు తప్పటం పట్ల ప్రభుత్వం అధికార్లు,తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు తప్పిదమా.! విద్యార్థుల నిర్లక్ష్యమో తెలియదు కానీ జిల్లాలోనే తక్కువ రిజల్ట్ రావటం పట్ల కొయ్యూరు మండలంలో పది ఉత్తీర్ణత శాతం అందిరికీ ఆచార్యం కలిగించినట్యేంది. మండల పరిధిలో ఉన్న 11 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 411 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా వీరిలో 87 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించి 21.17 శాతం పొందారు. వీరిలో ఫస్ట్ క్లాస్ లో 28 మంది, సెకండ్ క్లాస్ లో 30 , థర్డ క్లాస్ లో 29 మంది ఉత్తీర్ణత పొందారు.

### టాప్ ర్యాంక్ ల్లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు

**ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** పెద్ద మాకవరం ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి మొదటి స్థానంలో కొర్ర శైలు 491 మార్కులు సాధించగా, ద్వితీయ స్థానంలో ( రాజేంద్రపాలెం ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి)బోనంగి భూదేవి 457 మార్కులు, తృతీయ స్థానంలో కొమ్మిక ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి డిప్పుల సీత 423 మార్కులు సాధించినట్టు ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ తెలిపారు. మండల పరిధిలో ఉన్న ఆశ్రమ బాలుర, బాలికల పాఠశాలలో కొయ్యూరు -47/4, నడింపాలెం 34/1, డౌనూరు బాలుర పాఠశాలలో 31/4, కొయ్యూరు -2 నుంచి 26/2 చిట్టింపాడు ఆశ్రమ బాలుర పాఠశాల నుంచి 16/2, శరభన్నపాలెం ఆశ్రమ బాలుర పాఠశాల నుంచి 26/2, పి. మాకవరం ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి 54/15, రావానాపల్లి 50/10, రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి 53/ 13 మంది విద్యార్థులు ఈ పది పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత పొందినట్టు ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ తెలిపారు. కొయ్యూరు ఏపీఆర్ గురుకుల పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలలో 63 మంది హాజరు కాగా 33 మంది బాలురు ఉత్తీర్ణత సాధించినట్టు ప్రినిపాల్ నర్సింహమూర్తి తెలిపారు. 52 శాతం ఉత్తీర్ణత పొందినట్టు ప్రినిపాల్ నర్సింహమూర్తి తెలిపారు.

## "పది" ఫలితాల్లో మెరిసిన శరకణం భవ్యశ్రీ నేహా ధాత్రి

--592/600 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ

--ధాత్రి మామిడాడ వైసీపీ నేత శరకణం అచ్చిరాజు కుమార్తె



**ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మామిడాడ గ్రామానికి చెందిన శరకణం భవ్యశ్రీ నేహా ధాత్రి పదవ తరగతి పరీక్షల్లో అద్భుత ఫలితాన్ని నమోదు చేస్తూ 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. వైసీపీ నాయకుడు శరకణం అచ్చిరాజు కుమార్తె అయిన భవ్యశ్రీ నేహా ధాత్రి, శశి వేలివెన్నులో చదువుతూ తన కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని అందుకుంది.క్రమశిక్షణతో చదువుకుంటూ లక్ష్యసాధనలో ముందుకు సాగిన ఆమె, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గురువులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకుని,గ్రామానికి ఇంకా పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.అదేవిధంగా తన భవిష్యత్ లక్ష్యాల గురించి మాట్లాడిన భవ్యశ్రీ నేహా ధాత్రి డాక్టర్గా మారి సమాజానికి సేవ చేయడం తన కల అని తెలిపింది.ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఇంకా కష్టపడి చదువుతానని ఆమె వెల్లడించింది.

## ఒమ్మి రఘురామ్ ప్రేరణతో వివేకానంద విద్యార్థులు "పది"లో ఉత్తమ ఫలితాలు



జగ్గంపేట, ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్): జగ్గంపేటలోని శ్రీ స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది ఈ విజయానికి మూలం కేవలం మార్కులు కాదు,విద్యార్థుల శ్రమ,ఉపాధ్యాయుల అంకితభావం,తల్లిదండ్రుల విశ్వాసం.సి హెచ్ లక్ష్మీ చక్ర 536 మార్కులతో ప్రథమ స్థానం,పి బలరామ్ దుర్గ 524 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. పి వెంకట సుబ్రహ్మణ్యం (499),యస్ నోయల్ జాయినా (493), కె లలిత (475),యన్ టి వి సాయి సూర్య (474),యస్ గంగా నాగేశ్వరి (470), పి.విజయలహరి (470),బి సిరిచందన (455),డి ధనలక్ష్మీ (453) కూడా ప్రతిభ కనబర్చారు.మొత్తంగా 500 పైగా మార్కులు సాధించిన వారు ఇద్దరు,450 పైగా 8 మంది,400 పైగా 16 మంది ఉండగా,పాఠశాల 95 శాతం ఉత్తీర్ణత సాధించింది.ఈ సందర్భంగా అధినేత ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ విజయం అనేది ఒక్కరోజులో సాధ్యమయ్యేది కాదని,అది నిరంతర కృషి ఫలితమని తెలిపారు.విద్యార్థులను కేవలం మార్కులకే పరిమితం చేయకుండా,బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు.ఈ విజయానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.ప్రతి విద్యార్థి తన పురోగతితో ఈ విజయానికి భాగస్వామి అయ్యాడని పేర్కొన్నారు.

## కోనసీమ జిల్లా టాపర్ గా సామంతకుర్రు జెడ్పీహెచ్.ఎస్ విద్యార్థిని



**అల్లవరం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం సామంతకుర్రు గ్రామానికి చెందిన జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని శిరిగినీడి రిషిత లక్ష్మి నిహారిక కు 10వ తరగతి ఫలితాలలో 596/ 600 మార్కులతో అంబెద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది . తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సాహంతోనే ఈ ఘనత సాధించానని అని తెలిపింది జిల్లా టాపర్ గా నిలిచిన రిషిత లక్ష్మి నిహారికను హెచ్ఎం శరబరాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం

విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ సుంకర వీరబాబు



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ పాఠశాలలో గురువారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 78 మంది హాజరు కాగా 75 మంది ఉత్తీర్ణులైనట్లు కరెస్పొండంట్ సుంకర వీరబాబు తెలిపారు. సూరవరపు శృతి 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానం ఆవాల మధు 564 మార్కులు, తృతీయ స్థానం సునీత అనుసూరి 560 మార్కులు సాధించారు. 500 మార్కులకు పైగా 15 మంది విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.ఈ సందర్భంగా ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ పాఠశాల తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నదని యాజమాన్యం పేర్కొంది.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఉత్తమ ఫలితాలకు దోహదపడుతున్నట్లు తెలిపారు.

## 10వ తరగతి పరీక్షాలలో కాట్రేనికోన మండల టాపర్స్



**కాట్రేనికోన ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో కాట్రేనికోన మండలం నుండి హాజరైన 555 విద్యార్థులకు 546మంది విద్యార్థులు పాస్ అవ్వడం జరిగినది. మండల ఉత్తీర్ణత శాతం98.37, దీనిలో జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 50 1 విద్యార్థులకు493మంది విద్యార్థులు పాస్ అవ్వడం జరిగింది. ఉత్తీర్ణత శాతం98.40. ప్రైవేట్ పాఠశాలల నుండి 54 మంది విద్యార్థులకు 53 మంది విద్యార్థులు పాస్ అవ్వడం జరిగినది. ఉత్తీర్ణత శాతం98.14. జిల్లా పరిషత్ హై స్కూల్ పి లక్ష్మీ వాడకు చెందిన విద్యార్థినులు నంద్యాల కార్తీక595 మార్కులు, గాలి దేవర హర్షిని సత్య దుర్గ595 మార్కులతో మండలం ఫస్ట్ సాధించినారు.

## పాత్రికేయుడి హంతకులను కఠినంగా శిక్షించాలి



**క్రిష్ణగిరి ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రజ్యోతి (ఏబీఎన్) పాత్రికేయుడు జగన్మోహన్ రెడ్డిని అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని క్రిష్ణగిరి మండల పాత్రికేయులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో ఏపీయూడబ్ల్యూజే సంఘం మండల పాత్రికేయులు వీకోట విలేఖరి హత్యకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.చిత్తూరు జిల్లా వి.కోట పాత్రికేయుడుగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని దారి కాచి అతికిరాతకంగా హత్య చేసిన నిందితులను పోలీసులు వెంటనే పట్టుకొని వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అదేవిధంగా పాత్రికేయుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని మండల పాత్రికేయులు కోరారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మనోహర్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు లక్ష్మీనారాయణ, రహమాన్ భాష, బి ఎస్ నాయుడు,మహమ్మద్ రఫీ, ఆర్ ఎస్ రెడ్డి, రాజు, అనంతయ్య ఆచారి, నారాయణ, ఈశ్వరయ్య, వీరేష్, కృష్ణ ,మధు తదితరులు పాల్గొన్నారు.

## విజేత విద్యాలయం 10 వ తరగతి ఫలితాలలో విజయకేతనం



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని రెడ్డిపాలెం సెంటర్ గల

విజేత విద్యాలయం 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో విజయకేతనం ఎగరవేశారు

1. అబ్దుల్ ఖమ్ రున్నిసా.589
2. సయ్యద్ వసీం రుక్సార్.571
3. మొహమ్మద్ ఫాతిమా అస్లం.562

పాఠశాల మొదటి రెండవ మూడవ స్థానాల్లో నిలిచారు

16 మందికి పైగా విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి విజయభేరీ మోగించారు

ఈ సందర్భంగా విజేత విద్యాలయం యాజమాన్యం పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు

ప్రత్యేకంగా అభినందించారు శుభాకాంక్షలు తెలిపారు

ళి7:29ావీ, 4/30/2026రి ం91 99639 14505: గొలుగొండలో నేటి నుండి జనాభా గణన ప్రారంభం

## నిర్దేశిత గడువులోగా మొదటి దశ ప్రక్రియ పూర్తి చేయాలి-తహసీల్దార్ నూకరాజు



**గొలుగొండ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల వ్యాప్తంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ ఎన్యుమరేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ గణన ప్రక్రియలో భాగంగా మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు మొదటి దశ సెన్సస్ పనులు నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా నియమించిన సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లకు అవసరమైన కిట్లు, గుర్తింపు కార్డులు మరియు అప్పాయింట్మెంట్ లేటర్లను తహసీల్దార్ మరియు ఛార్జ్ అధికారి కాకర నూకరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన శిక్షణ కూడా ఇప్పటికే పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.

### కుటుంబ వివరాల నమోదులో ప్రజల పాత్ర కీలకం

ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ హౌసింగ్ సెన్సస్ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వివరాలను సక్రమంగా తెలియజేసి నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవ వివరాల ఆధారంగానే ప్రభుత్వ ప్రణాళికలు రూపొందుతాయని, కావున ప్రతి పౌరుడు బాధ్యతగా తమ వివరాలను నమోదు చేయించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఒక నెల రోజుల పాటు జరిగే ఈ మహత్తర కార్యక్రమానికి మండల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని అధికారులు కోరారు.

# బ్యాంకుల్ని దోచుకునే నీరవ్ మోడీ-విజయ మాల్యా లాంటి వారికి సత్కారాలు...! సామాన్యులకు చీత్కారాలు...!!

**నందికొట్కూరు ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ఒరిస్సాలో జరిగిన రీతు ముండా ఘటన గ్రామీణ బ్యాంకులు డిజిటల్ ఇండియా యుగంలో కూడా నిబంధనల పేరుతో ఏ విధంగా ప్రజలకు చేరువు కాలేదో బహిర్గతం చేసిందని సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ తెలియజేశారు.రూ 58 వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నెత్తిన కుచ్చులోపి పెట్టి విదేశాలకు పారిపోయిన విజయ్ మాల్యా నీరవ్ మోడీ మరియు సుజనా చౌదరి లాంటి వారి నుండి ఒక్క పైసా రికవరీ చేయకపోగా వారిని స్వదేశానికి రప్పించి విచారించే చర్యలు చేపట్టకుండా వారి ఆస్తులు జప్తు చేయకుండా వారి రుణాలను రద్దు చేయడానికి సిద్ధపడే పాలక వర్గాలు చర్యలు సామాన్యులకు మాత్రమే రిజర్వ్ బ్యాంక్ సైతం నిబంధనల పేరుతో వేధించటం ఎంతవరకు సమంజసం అని డి.హరినాథ్ ప్రశ్నించారు.ఒడిశాలోని కియోంజర్ జిల్లాలో చోటుచేసుకున్న ఈ హృదయ విదారక ఘటన మానవత్వాన్ని ప్రశ్నిస్తోందని డి.హరినాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.జితు ముండా అనే గిరిజనుడు,తన చనిపోయిన సోదరి బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బుల కోసం,ఆమె అస్థిపంజరంతో బ్యాంకుకు వెళ్లిన ఘటన ఏప్రిల్ 2026 చివరి వారంలో వెలుగులోకి వచ్చిందన్నారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు డి.హరినాథ్ తెలియజేస్తూ ఒడిశాలోని కియోంజర్ జిల్లా,పాట్నా బ్లాక్ పరిధిలోని మలిపాసి గ్రామంలోని ఒడిశా గ్రామీణ బ్యాంక్‌లో ఈ ఘటన జరిగిందన్నారు.జితు ముండా అనే గిరిజన వ్యక్తి,తన సోదరి కలారా ముండా మరణించిన రెండు నెలల తరువాత అంత్యక్రియలు పూర్తి చేసి ఆ అప్పులు



తీర్చుకునేందుకు సోదరి కలారా ముండా ఖాతాలో రూ19,300.ఆమె మరణానంతరం ఆ డబ్బు డ్రా చేసేందుకు బ్యాంకుని ఆశ్రయించారు.అయితే,బ్యాంక్ అధికారులు సరైన పత్రాలు(డెత్ సర్టిఫికేట్)సమర్పించాలని,అకౌంట్ హోల్డర్ ప్రత్యక్షంగా రావాలని(నిబంధనల పేరుతో)నెప్పి నిరాకరించారు.నిరక్షరాస్యుడైన జితు ముండా,బ్యాంక్ అధికారుల నిబంధనలను సర్టిఫికెట్ల రూపంలో తీసుకురాలేక ఆందోళనతో,తన సోదరి సమాధి నుండి ఆమె అస్థిపంజరాన్ని తవ్వి తీశాడని డి.హరినాథ్ తెలిపారు.దానిని ఒక మూటలో కట్టుకుని,సుమారు 2.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంకుకు తీసుకువచ్చాడు.అస్థిపంజరాన్ని చూసిన బ్యాంక్ సిబ్బంది,స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో,వారు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు.అస్థిపంజరాన్ని గౌరవప్రదంగా తిరిగి సమాధి చేసేలా చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం దర్యాప్తునకు ఆదేశించింది.ఆ గిరిజనుడికి అవసరమైన చట్టపరమైన పత్రాలు అందజేసి,బ్యాంక్ నుండి డబ్బులు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని డి.హరినాథ్ తెలిపారు.ఈ ఘటన దేశంలో బ్యాంకింగ్ సౌకర్యాలు అట్టడుగు వర్గాలకు,గ్రామీణ ప్రాంతాలకు ఎంత అందుబాటులోకి ఉన్నాయనే దానిపై చర్చకు దారితీసింది.ఒడిశాలోని ఒక గిరిజన గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన సభ్య సమాజాన్ని నివ్వెరపరిచిందని ఏమాత్రం మానవత్వం లేకుండా ఖాతాదారులను ఇబ్బంది పెడుతున్న నిబంధనలను సవరించాలని డి.హరినాథ్ డిమాండ్ చేశారు.

## ఎస్సై అశోక్ జ్ఞాపకార్థం అంబేద్కర్ విగ్రహానికి రైలింగ్ ఏర్పాటు



**ఆలమూరు, ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** కొత్తపేట మండలంలోని శ్రీనివాస్ పేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో రైలింగ్ ఏర్పాటు చేశారు. గతంలో ఆలమూరు ఎస్సైగా విధులు నిర్వహించిన స్వర్గీయ మద్దాల అశోక్ జ్ఞాపకార్థం తమ సొంత నిధులతో ఈ రైలింగ్ ఏర్పాటు చేసినట్టు వారు తెలియజేశారు. ఈ రైలింగ్ ఏర్పాటు చేసిన వారిలో ప్రస్తుత మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కాంతారావు, కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, మహిళా కానిస్టేబుల్స్ దుర్గ,శ్రావణి, సూర్య కుమారి, ఆలమూరు కానిస్టేబుల్ రాము, దీపక్ ఉన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక నాయకులతో కలిసి పోలీస్ సిబ్బంది రైలింగ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరము కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కనగాలలో వైసిపి శ్రేణులతో పీటా నాగ మోహన్



**చెరుకుపల్లి, (సిహెచ్ రాంబాబు. రేపల్లె. నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** కనగాల గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎంపీటీసీ లు తిరుమల రావు, కౌతరపు గణేష్ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ పీటా నాగ మోహన్ కృష్ణ గురువారం వారి స్వగృహంలో పరామర్శించారు. పార్టీ నాయకులు ,కార్యకర్తలు యాక్టివ్ గా ఉండాలని గతంలో కన్నా భిన్నంగా పార్టీ శ్రేణుల యోగక్షేమాలను చూసే బాధ్యత పార్టీ అధినేతత్వం నిశితంగా పరిశీలిస్తుందని ఎవరు అధైర్య పడవద్దు అని ఆయన కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్మోహన్, జిల్లా జనరల్ సెక్రెటరీ లుక్కా బాపనయ్య, మండల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు భాను, స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాఈ శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం, ఒంగోలు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మూషికవాహన, వినాయకకౌత్వం,శివశివ శంకరా, శంభో..శివశంభో, లింగాష్టకం, శివతాండవం, దేవీ స్తుతి, కాలభైరవాష్టకం, శివతాండవం తదితర గీతాలకు లలిత, సిరి, వాసవి, సహస్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## పల్లవూరులో దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కేవీపీఎస్ డిమాండ్

-ఎస్సి సబ్ ప్లాన్ నుండి నిధులు మంజూరు చేయాలి-ఈరెల్లి చిరంజీవి




**గొలుగొండ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పల్లవూరు గ్రామంలో అర్హులైన దళితులకు తక్షణమే ఇళ్ల స్థలాలు మరియు గృహాలు మంజూరు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పల్లవూరు గ్రామంలో దళితులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో సుమారు 20 మందికి పైగా అర్హులైన దళితులు ఉన్నప్పటికీ, వారికి ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థలం లేకపోవడంతో ఒకే ఇంట్లో మూడు కుటుంబాలు నివసించే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 50 దళిత కుటుంబాలు నివసిస్తున్నాయని పేర్కొంటూ, వారి సామాజిక అభివృద్ధి కోసం ఎస్సి /ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని కోరారు. దళితవాడలో కమ్యూనిటీ హాల్ లేకపోవడం దురదృష్టకరమని, తక్షణమే భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక గ్రామంలో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఎస్సి కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యాలు కల్పించి స్వయం ఉపాధికి ప్రోత్సాహం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పల్లవూరు దళితుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈరెల్లి చిరంజీవి హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి... ప్రజలకు గొప్ప ఆరోగ్య రక్షణ నిధి: ప్రత్తిపాటి

పలువురు అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ సాయం అందచేసిన ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట ఏప్రిల్ 30( అఖండ భూమి న్యూస్):** ఆపదలో ఉన్న పేద, మధ్య తరగతి కుటుంబాలవారు ఎదుర్కొనే అనారోగ్య సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తగిన సాయం అందిస్తోందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 23 మంది లబ్ధిదారులకు రూ.14.70 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన ప్రత్తిపాటి, ప్రభుత్వ పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు వారికి అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపత్కాలంలో ప్రజలకు అండగా నిలిచే, వారి ఆరోగ్యాన్ని రక్షించే గొప్ప నిధి అని, వారికి ఎంతగానో ఉపయోగపడే గొప్ప సాయమని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో తెర్నేకల్ విద్యార్థి ప్రభంజనం: 584 మార్కులతో మండల టాపర్‌గా రంజిత్ కుమార్



**దేవనకొండ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** నిన్న విడుదలైన పదో తరగతి ఫలితాల్లో దేవనకొండ మండలం, తెర్నేకల్ గ్రామానికి చెందిన విద్యార్థి రంజిత్ కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న రంజిత్ కుమార్, మొత్తం 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి, దేవనకొండ మండలంలోనే మండల టాపర్‌గా నిలిచారు.

**రైతు బిడ్డ ప్రతిభ:** రంజిత్ కుమార్ తండ్రి వెంకటేష్ వృత్తిరీత్యా రైతు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కొడుకు చదువు పట్ల ఆసక్తిని గమనించి రంజిత్‌ను కష్టపడి చదివించారు. తండ్రి కష్టాన్ని గుర్తిస్తూ, క్రమశిక్షణతో చదివిన రంజిత్ నేడు మండల స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని తన గ్రామానికి, పాఠశాలకు పేరు తెచ్చారు.

**హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థిగా రంజిత్ సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. "రంజిత్ మొదటి నుండి చదువులో ఎంతో చురుగ్గా ఉండేవాడని, అతని పట్టుదలే ఈ రోజు ఈ ఫలితాన్ని ఇచ్చిందని" వారు కొనియాడారు. రంజిత్ కుమార్ తల్లిదండ్రులు తమ కుమారుని విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపటి నుండి జనాభా లెక్కల తొలి విడత ప్రక్రియ ప్రారంభం: తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** రేపటి నుండి మాచవరం మండలంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో మొదటి విడత ప్రారంభమవుతుందని, దీనిని 100 శాతం పారదర్శకంగా పూర్తి చేయాలని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సంబంధిత ఆదేశించారు. ఈ ప్రక్రియలో భాగంగా ప్రాథమికంగా హౌసింగ్ మ్యాపింగ్ నిర్వహిస్తారని, ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి నిర్ణీత 33 రకాల ప్రశ్నలతో వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆయా రెవిన్యూ డివిజన్ గ్రామాలకు ప్రత్యేక సూపర్వైజర్ లను ఏర్పాటు చేశామని తాసిల్దార్ అన్నారు. జనాభా గణన 2027 పై ప్రత్యేక సూపర్వైజర్లు ఏర్పాటు చేశామని చెన్నై పాలెం నరేష్ ,వేమవరం కృష్ణ కాంత్ నరేష్ ,తాడుట్ల రామరాజు, ఆకురాజుపల్లి ముక్కంటి ఎశ్రీజ, పిన్నెల్లి ఉషారాణి కోటేశ్వరి రామమ్మ ,మాచవరం కోటిరెడ్డి డిటి స్రవంతి కోటేశ్వరరావు, పిల్లుట్ల రామ సైదా నాయక్ ప్రవీణ్ కుమార్ రత్తయ్య శ్రీరికినేపురం రామ సైదా నాయక్ మల్లవోలు వైపిఏ ప్రసాద్ పి లక్ష్మయ్య నాగరాజు లను సూపర్వైజర్ గా నియమించామన్నారు

## గొలుగొండ అంబేద్కర్ గురుకుల పాఠశాల పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ

500 మార్కులు పైగా 7గురు విద్యార్థులు, 57 మంది ఫస్ట్ క్లాస్లో ఉతిర్ణత-ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు



**గొలుగొండ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో గొలుగొండ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ మొత్తం 69 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అందులో 64 మంది ఉత్తీర్ణులై 92.75 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఐదుగురు విద్యార్థులు అనుతీర్ణులైనట్లు వివరించారు. పాఠశాలలో ఎన్. హరిచంద్ర ప్రసాద్ 528 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, ఎ. దుర్గ వెంకట్ 524 మార్కులతో ద్వితీయ స్థానం, డి. ప్రవీణ్ 517 మార్కులతో తృతీయ స్థానం పొందారు. అదేవిధంగా, ఫస్ట్ క్లాస్‌లో 57 మంది, సెకండ్ క్లాస్‌లో ఐదుగురు, థర్డ్ క్లాస్‌లో ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు ఏడుగురు ఉన్నారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ కోటేశ్వరరావు మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విజయ దుందుభి మోగించిన హ్యాపీ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్.



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 30: అఖండ భూమి ప్రతినిధి** శ్రీనివాస్ జగ్గంపేట మండలం స్థానిక జె.కొత్తూరు గ్రామంలో హ్యాపీ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు విద్యార్థినీలు గురువారం విడుదలైన ఆంధ్ర ప్రదేశ్ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనపరిచారు హ్యాపీ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం స్కూలు 37 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయిగా ప్రథమ స్థానంలో శెట్టిపల్లి ఉమా నాగదేవి 572/600 . ద్వితీయ స్థానంలో నిడమర్తి లాస్య 565/600మరియు అడ్డూరి హారిక565/600 నిలిచారు. తృతీయ స్థానంలో గుండె జయశ్రీ 557/600 మార్కులు సాధించారు అదేవిధంగా 550 పైన మార్కులు సాధించిన వారు 6 గురు . 500 పైగా మార్కుల సాగించిన వారు 11 మంది ఉన్నారు 37 మందికి 31 మంది ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులు అయ్యారు ఆరుగురు ద్వితీయ శ్రేణులను ఉత్తీర్ణులయ్యారు సుమారు 100% ఉత్తీర్ణత శాతం రావడం జరిగింది. ఈ విషయంపై కస్పాండెంట్ నాగేశ్వరావు గారు మాట్లాడుతూ విద్యార్థుల కృషిని కొనియాడారు కార్పొరేట్ స్థాయి స్కూల్లు మరియు పట్టణ ప్రాంత స్కూలుకు దీటుగా సాధించినఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు ఇంతటి చక్కటి విజయానికి సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వీపర్ సేవలు ఎల్లప్పుడూ గణనీయమే

ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని.



**చెరుకుపల్లి , సిహెచ్ రాంబాబు రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** 40 సంవత్సరాల పాటు గ్రామ ప్రజలకు స్వీపర్ గా నిరాటంకంగా సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. చెరుకుపల్లి గ్రామపంచాయతీ స్వీపర్ గా చేజర్ల ఆంజనేయులు, గుల్లపల్లి గ్రామపంచాయతీ సూపర్ గా కత్తి జాలయ్యలు గురువారం పదవీ విరమణ చేశారు. దీర్ఘకాలం ఎండనక, వాననక విధులు నిర్వర్తించిన ఇరువురిని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. గ్రామాల పరిశుభ్రత ,పారిశుద్ధ్య నిర్వహణ ,ప్రజారోగ్య పరిరక్షణలో మీరు అంకిత భావంతో పని చేశారని ఎంపీడీవో ప్రశంసించి దృశ్యాలు వాళ్ళు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పదవి విరమణ అనంతరం మీరు ఆరోగ్యంగా ఉండాలని తమ వంతు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు పదవి విరమణ పొందిన ఇరువురికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి అధికారులు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామాల్లో జనగణన సర్వే ఇంటింటా ప్రారంభం

ప్రజలు సహకరించాలని కోరిన తహసీల్దార్ మురళీబాబు.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణన -2027 లో భాగంగా గ్రామాల్లో జరపనున్న తొలి విడత ఇళ్ల జాబితా నమోదు ప్రక్రియకు సర్వం సిద్ధం చేసినట్టు చార్ట్ ఆఫీసర్ పర్ సెన్సస్ మరియు తహసీల్దార్ మురళీబాబు తెలిపారు. ఈ మేరకు మే 1 నుంచి ఈ నెల 31 వరకు నెల రోజుల పాటు మండల పరిధిలో అన్నీ పంచాయితీలో ఈ జనగణన సర్వే ఇంటింటా నిర్వహిస్తారని అన్నారు. మండల పరిధిలో 171 ఇళ్ళ జాబితా బ్లాక్ ల్లో ఈ గణన చేపడతారని తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి స్థాయిలో సిబ్బందిని ఇప్పటికే నియమించి తగిన మెటీరియల్ అందజేసినట్టు తహసీల్దార్ మురళీబాబు తెలిపారు.ఈ మేరకు ఎన్యూనేటర్లు 85 మంది కాగా ప్రధాన ఎన్యూమరేటర్లు 7 గురు రిజర్వ్ సిబ్బంది తో 92 మందిని నియమిస్తూ తగిన బాధ్యతలు చేపట్టాలని ఆదేశించినట్టు తెలిపారు. ఈ జనగణన గణాంకాల ప్రకారం చేపట్టే ఇళ్ల సర్వే కు సంబంధించిన పర్యవేక్షణ చేసేందుకు 24 మంది సూపర్వైజర్లు, ఇద్దరు రిజర్వ్ సిబ్బందినీ నియమించినట్టు తహసీల్దార్ తెలిపారు. వీటితో పాటు తగిన సామగ్రి ని గురువారం ఉదయం అందజేసినట్టు తెలిపారు. క్షేత్ర స్థాయిలో జనగణన సర్వే ఇంటింటా చేపట్టే అధికార్లు కు ప్రజలు వారికి పూర్తి స్థాయిలో సమాచారం అందించి సహకరించాలని తహసీల్దార్ మురళీబాబు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## మన్యంలో టీడీపీ పార్టీ మరింత బలోపేతానికి కృషి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా భాధ్యతలు స్వీకరించిన ఎంవివి ప్రసాద్.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** పాడేరు నియోజక వర్గంలో టీడీపీ పార్టీనీ గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయటం ద్వారా రానున్న స్థానిక ఎన్నికల్లో శత శాతం విజయకేతనం ఎగురవేసేందుకు తగిన ప్రాధాన్యత కల్పించి కృషి చేస్తానని టీడీపీ సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎంవివి ప్రసాద్ అన్నారు. నూతన టీడీపీ పార్టీ కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేసి కొయ్యూరు విచ్చేసిన ఎంవివి ప్రసాద్ గురువారం మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలే కాక మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్రన్నీ ముందుకు తీసుకువెళుతున్నారని అన్నారు. కూటమి పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పంపిణీ, రైతులకు అందించే రాయితీలను సద్వినియోగ పర్చుకోనీ నేడు ప్రజల మన్నన పొందుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన లో మరింత అభివృద్ధి చేయుటకు ప్రజల సహకారం అందించాలని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే పార్టీనీ గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించట్టం ద్వారా టీడీపీ పార్టీ బలోపేతానికి ఇప్పటి నుండే కృషి చేస్తామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంవీవీ ప్రసాద్ స్పష్టం చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు తనకు కల్పించిన ఈ భాధ్యతలు స్వీకరించిన తాను విధిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఎంవీవీ ప్రసాద్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తనపై ఉంచిన నమ్మకంతో మరింత పార్టీని అభివృద్ధి చేసేందుకు అందరి సహకారం తో కృషి చేస్తానని ప్రసాద్ తెలిపారు.నూతనంగా నియమితులైన టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ నియామకం పట్ల మండల పార్టీ అధ్యక్షులు కాకురి చంద్రరావు, జిల్లా టిఎన్ టి యుసి ప్రధాన కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి, మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, ఐ టీడీపీ పార్టీ నాయకులు కురుజు శ్రీను , మాజీ ఎంపీటీసీ శివరామరాజు, తెలుగు యువత అధ్యక్షులు సురబోయిన చిన్నబాబు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శిగా ఎంవీవీ ప్రసాద్ నియామకం పట్ల అభినందనలు తెలియజేశారు.

## పెంచలకోన లక్ష్మీనరసింహ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించబడతాయి



**శ్రీశైలం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మే 2వ తేదీన ఈ దేవస్థానం తరపున శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి మరియు ఆదిలక్ష్మీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించబడతాయి. కాగా ఏప్రియల్ 27వ తేదీ నుంచి మే 3వ తేదీవరకు ఆ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించబడుతున్నాయి. కాగా అక్కడ బ్రహ్మోత్సవాల సందర్భంగా మే 2వ తేదీన ఉదయం 10.30 గం. లకు ఈ దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతోంది. మొట్టమొదటి సారిగా ఈ దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పించబడుతున్నాయి. ఈ పట్టు వస్త్రముల సమర్పణ కార్యక్రమములో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చక స్వాములు, వేదపండితులు పాల్గొంటారు. కాగా ప్రతి సంవత్సరము ఆయా ఉత్సవాల సందర్భంగా కాణిపాకం దేవస్థానం, విజయవాడ ఇంద్రకీలాద్రి, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం, కొలనుభారతి సరస్వతీ అమ్మవారికి ఈ దేవస్థానం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుచున్నది .

## మహిళల రక్షణ పోలీసుల బాధ్యత.. డి.ఎస్.పి




**వెల్దుర్తి ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** మహిళల రక్షణ పోలీసుల బాధ్యత అని పత్తికొండ డిఎస్పి అన్నారు. గురువారం వి ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు మహిళలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు జరుగుతున్న అన్యాయాలు ఏ విధంగా జరుగుతున్నాయి ఏ విధంగా ఎదుర్కోవాలో గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళల భద్రత కు సంబంధించిన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు పై అవగాహన సదస్సు పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రత గురించి మహిళలకు రక్షణ కల్పించే వివిధ చట్టాల గురించి వక్తలు ప్రసంగించారు పత్తికొండ డిఎస్పీ మహిళలకు సంబంధించిన హెల్ప్ లైన్ ల గురించి శక్తి యాప్ గురించి అలాగే మహిళల రక్షణ కల్పించే చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పి , వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ క్రిష్ణగిరి సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఎంపీడీవో శ్రీ చంద్రశేఖర్ రెడ్డి తాహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ వెలుగు ఏపి ఎం. అనురాధ తదితరులు హాజరైనారు.

## పదవ తరగతి పరీక్షల్లో మొర్జంపాడు విద్యార్థి ప్రథమ స్థానం





**మాచవరం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో గురువారం విడుదలైన పదో తరగతి పరీక్షల్లో మాచవరం మండలం మొర్జంపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థి పాలిశెట్టి సుబ్బరామయ్య 586 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానం నిలిచారు. మాచవరం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని షేక్ బషీరున్నిసా 584 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు పిన్నెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి పొందుగుల గౌస్ సాహెబ్ 581 మార్కులతో మూడో స్థానంలో నిలిచారని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తెలిపారు ఈ సందర్భంగా మొదటి స్థానం సాధించిన మొర్జంపాడు విద్యార్థితో పాటు మిగతా విద్యార్థులు కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మరియు వారి తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అభినందించారు ఇంకా వీరు మరిన్ని శిఖరాలకు చేరుకోవాలని ఎంఈఓ శ్రీధర్ కోరారు

## మండల స్థాయిలో జీకే విద్యాసంస్థల విద్యార్థి వనజ ప్రతిభ



**మాచవరం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలోని జీకే పబ్లిక్ హై స్కూల్ విద్యార్థులు గురువారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో తమ సత్తా చాటారు. మాచవరం మండలం చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన ఏటుకూరి వనజ ఏకంగా 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానంలో నిలిచారని జీకే విద్యాసంస్థల ప్రిన్సిపాల్ గంధం శ్యాం కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వనజాను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అభినందించారు జీకే సంస్థల డైరెక్టర్ గంధం చెన్నకేశవులు విద్యార్థి వనజాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## మాచవరంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**మాచవరం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** మాచవరం పోలీస్ స్టేషన్ సమీపంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి కృష్ణకాంత్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ఉదయం 11 గంటలకు దంపతుల సమేతంగా పీటల మీద కూర్చొని స్వామివారి కల్యాణం నిర్వహిస్తారు అన్నారు ఈ కళ్యాణ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని అలాగే భక్తులకు దాతల సహాయంతోమహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు మొక్కపాటి బ్రదర్స్ తెలిపారు

## పదవ తరగతి ఫలితాలలో జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించిన టీ. వీక్షణ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** పదవ తరగతి ఫలితాల్లో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆర్ఆర్ స్కూల్ విద్యార్థిని టి. వీక్షణ రెడ్డి 577 మార్కులు సాధించి అత్యుత్తమైన ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయిలో మంచి మార్కులు సాధించింది. శ్రీ మేధా 569, పృథ్వీజ 566, ఎం.డి. సుఫియాన్ 563, ఎస్ లక్ష్మి నివాస్ రెడ్డి 561, మార్కులు సాధించినందుకు, ప్రతిభను కనబరిచినందుకు విద్యార్థులను ఆర్ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ టీ. నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. మండలంలో విద్య ప్రమాణాలు మెరుగుపడతాయని భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, అలాగే తమ విద్యా సంస్థలు అనుభవం అంకితభావం కలిగిన బోధన సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని , విద్యార్థులు విజయం సాధించడం జరిగిందన్నారు. పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరము కృషి చేస్తామని, ఎస్ఎస్సి లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు బోధన ,బోధనంతర సిబ్బందికి పాఠశాల తరఫున ప్రిన్సిపల్ టీ. నరేందర్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో ఫరీద్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో లి100% ఉత్తీర్ణత

ప్రధానోపాధ్యాయులు ఎంఈఓలిఎల్ రామ్ లిమనోహర్ రావు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** నిన్న పదో తరగతి ఫలితాలు విడుదలైన సందర్భంగా కామారెడ్డి జిల్లా జెడ్ పి హెచ్ ఎస్ ఫరీద్ పేట్ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కే.అన్విత (566), సాయిచరణ్ (551), నిఖిత (549) లను సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒ ఎం ఈ ఓ శ్రీ రాం మనోహర్ రావు, ఉపాధ్యాయ బృందం మరియు ఏ ఏ పి చైర్మన్ శ్రీమతి సౌజన్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

– నూతన వస్త్రాలు అందజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ దంపతులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచేందుకు దాంట్లో భాగంగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ అన్నారు. గురువారం పాల్వంచ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన. కిష్టమ్మ గారి అంజలి - కృష్ణ గౌడ్ ఏల్పుగొండ గ్రామంలో విజయ- పరుశరాములు ల నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారందరికీ నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పోరంల అధ్యక్షుడు బాశెట్టి నాగరాజ్, భూమయ్య,మాజీద్ బాయ్ వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదరి ప్రణయకు బంగారు పతకం

-రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో..

-అభినందించిన అసోసియేషన్ ప్రతినిధులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి 7వ, పోలీస్ బెటాలియన్ లో ఈనెల 28 నుండి 30 వరకు జరిగిన ఆరవ రాష్ట్ర సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలలో జిల్లాస్థాయి జట్టు తరఫున మాదరి ప్రణయ ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని అందుకుంది. జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ లు క్రీడల్లో రాణిస్తున్న ప్రణయను, తల్లిదండ్రులు మాదరి స్వామి, సంతోషాలను అభినందించి, మరిన్ని పథకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ప్రణయ తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -అన్నదాతల అవగాహనా కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండలము లోని సీతారాంపూర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-అన్నదాతల అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించినారు. ఈ కార్యక్రమము అన్నదాతల అభివృద్ధి కార్యక్రమం. ఈ కార్యక్రమనికి బి జె ఆర్ వ్యవసాయ కళాశాల సిరిసిల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. వేంకట్రామ్ మరియు డా. రాషద్ ఖాన్ టీచింగ్ అసోసియేట్ గార్లు ఆరు ముఖ్యంశాలపై రైతులకు అవగాహనా కల్పించారు. తక్కువ యూరియా వాడండి- సాగు ఖర్చును తగ్గించండి- నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి. అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి ప్రకృతిని రక్షించండి. పంట మార్పిడి పాటించండి- సుస్థిర ఆదాయాన్ని పొందండి. మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాలను పండించండి అధిక ఆదాయాన్ని ఆర్జించండి. సాగు నీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి. సేంద్రీయ పద్ధతులను పాటించండి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించండి. జిల్లా వ్యవసాయ ఆదికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ. యూరియా రసాయనలు తక్కువ వాడాలని నానో యూరియాను వాడడం వలను ఉపయోగల గురుంచి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మణి దీపికా మాట్లాడుతూ. వ్యవసాయ ప్రభుత్వ సబ్సిడీలు పథకములు వాటి ద్వారా లభించు లాభాలా గురుంచి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఇ.ఓ పి.మన్యూష, గ్రామ సర్పంచ్ ఎన్. సంజీవ్, వ్యవసాయ కళశాల విద్యార్థులు పి. సతీష్, ఎం. ఆనంద్ సాయి మరియు రైతులు పాల్గొనీ విజయవంతం చేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ సోమాజీగూడ లో మహిళా చైర్ పర్సన్స్, మేయర్స్ కోసం సి డి ఎం ఏ , ఎన్ ఐ యు ఎం సంస్థ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రంలోని మహిళా ఛైర్పర్సన్స్,మేయర్స్ పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన మహిళా చైర్ పర్సన్స్ కోసం వారు నిర్వహించాల్సిన విధులు,అర్బన్ డెవలప్ మెంట్ కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలి,మున్సిపాలిటీకి సంబందించిన వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ నేను మొదటిసారి మున్సిపల్ ఎన్నికల్లో గెలవడం,చైర్ పర్సన్ గా ఎన్నికవడం పట్ల చాలా ఆనందంగా ఉందని దానితో పాటు విధుల పట్ల చాలా బాధ్యతగా ఉంటానని అన్నారు. మున్సిపల్ విధుల పట్ల అవగాహన పెంచుకుంటున్నానని, దానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని, కొత్తగా ఎన్నికైన వారికి ఇది చాలా మంచి అవకాశం అని,ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న కమిషనర్ మరియు సమాచాలకులు జణహీూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి,చీ×ఖవీ ఈడీ శ్రీనివాస్ రావ్,+ఔవీజ మేయర్ గుండు సుధారాణి,జేడి ఫాల్గున్, పాయల్ సర్కార్, భాస్కర్ రెడ్డి, విశ్వనాథ్ రాజ్,వివిధ మున్సిపల్ చైర్ పర్సన్స్,మేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మే నెలలో బ్యాంకులకు 9 రోజుల సెలవులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** మే నెలలో బ్యాంకులు మొత్తం 9 రోజులు పాటు తెరుచుకోవు. మే 1న మేడే, మే 27న తేదీ బక్రీద్ సందర్భంగా బ్యాంకులు పనిచేయవు. దీనికి 2, 4 శనివారాలు, ఆదివారాలు అదనం. మే నెలలో 5 ఆదివారాలు రానుండడంతో మొత్తం 9 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవు.

**తేదీలు:** మే-1 శుక్రవారం, మే-3 ఆదివారం, మే-9 రెండో శనివారం, మే-10 ఆదివారం, మే-17 ఆదివారం, మే-23 నాలుగో శనివారం, మే-24 ఆదివారం, మే-27 బక్రీద్, మే-31 ఆదివారం సందర్భంగా బ్యాంకులు తెరుచుకోవు. కాబట్టి మిగిలిన రోజుల్లో మీ బ్యాంకు పనులు ప్లాన్ చేసుకోండి.

## అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో నిర్మాణంలో నిలిచిపోయిన అంగన్వాడీ భవనాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి, డీఈపీఆర్ఓ, డిడబ్ల్యూఓ, సీడీపీఓలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు త్వరితగతిన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడెక్కడ నిర్మాణ అవసరాలు ఉన్నాయో గుర్తించి, అక్కడ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అన్ని నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అంగన్వాడీ కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గ మాచారెడ్డి మండల్ సోమార్పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు నునావత్ సురేష్ వివాహ,వేడుకకు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ళ అంజన్న,జిల్లా ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, గడ్డమీది మహేష్, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్, కోటేశ్వర్ రాజశేఖర్, బండారి శ్రీకాంత్, శశి, రాహుల్. ఉన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** మంత్రి సీతక్క, ఎంపీ సురేష్ షెట్కర్,షబీర్ అలీ చేతుల మీదుగా బుధవారం కలెక్టరేట్లో అందజేశారు.దోమకొండ మండల కేంద్రం కి చెందిన ఇద్దరు వ్యక్తులకు ద్విచక్ర వాహనాల వచ్చినవి దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెతో పాటు షబీర్ అలీ పాల్గొని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఇద్దరు దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలను అందజేశారు. ఈ వాహనాలు వారి రోజువారీ జీవనంలో స్వయం సమర్థత పెంపొందించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీతారామ మధు, అబ్రబోయిన రాజు, నాగరపు ఎల్లయ్య, పాలకుర్తి శేఖర్, హనుమాన్ల శ్రీనివాస్, అబ్రబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు బదిలీ

-శ్రీహరి రాజు నియామకం..

-ఐదు నెలల్లో నలుగురు కమిషనర్ల బదిలీ..

-కొందరుఅధికారికంగా-మరికొందరు ఆర్మూర్ రాజకీయాలకు తట్టుకోలేక..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపాలిటీ కమిషనర్లు ఒకరి వెనుక ఒకరు పోటీపడ్డట్టు బదిలీ అవుతూనే ఉన్నారు. కేవలం 5 నెలల్లో నలుగురు కమిషనర్లు బదిలీ అయ్యారంటే నమ్మశక్యం కాని విషయం. రాజు, రవిబాబు, శ్రావణి, ఉమామహేశ్వరరావు ఒకరి వెనుక ఒకరు బదిలీ అవ్వడం ఆర్మూర్ పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఉమామహేశ్వరరావు బదిలీ కాగా ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ బి శ్రీహరి రాజు నియామకమయ్యారు. మేడే రోజు పదవి బాధ్యతలు స్వీకరించినట్లు తెలిసింది.

### ఆర్మూర్ రాజకీయాలను తట్టుకోగలరా..?

తెలంగాణ రాష్ట్రంలోనే ఆర్మూర్ రాజకీయాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయని, ఆర్మూర్ రాజకీయాలను తట్టుకోవడం కష్టమని ప్రజలు చెప్పుకుంటూ ఉంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆర్మూర్ నియోజకవర్గానికి బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ ఈ రసవత్తర రాజకీయాలకు కమిషనర్ శ్రీహరి రాజు తట్టుకుంటాడా, ఎన్ని నెలలు ఉంటారో అని ఇప్పుడే ఆర్మూర్ రాజకీయాల్లో జోరుగా చర్చ మొదలైంది.

## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ

మే 2న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సభలు: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి ప్రజా పాలన మరియు ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణలో భాగంగా, తేదీ: 02-05-2026న జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సభల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా పాలన అంటే ప్రజల వద్దకే పాలన. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో సభలు నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, సత్వర పరిష్కారం చూపడమే మన లక్ష్యం" అని తెలిపారు. "సభలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. అర్జీల స్వీకరణ, పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి" అని అధికారులకు సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మదన్ మోహన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి మురళి మరియు సిపిఓ రఘునందన్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత దంపతులు...!




**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు మండలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, ఆత్మీయ సోదరుడు కాటం వెంకన్న గౌడ్ వివాహ వేడుక గురువారం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో అత్యంత వైభవంగా జరిగింది..ఈ శుభకార్యానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత, వారి సతీమణి దంపతులు ప్రత్యేకంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్న పున్న కైలాష్ నేతకు కాటం వెంకన్న గౌడ్ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు..అనంతరం జరిగిన వివాహ తంతులో పాల్గొన్న కైలాష్ నేత దంపతులు, నూతన జంట అన్యోన్యంగా,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అక్షింతలు వేసి దీవించారు..ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత మాట్లాడుతూ...కాటం వెంకన్న గౌడ్ కుటుంబంతో మాకు విడదీయరాని అనుబంధం ఉంది..వారి వివాహ వేడుక యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో జరగడం సంతోషకరం..నూతన వధూవరుల జీవితం సుఖసంతోషాలతో సాగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..ఈ కార్యక్రమంలో పున్న కైలాష్ నేతతో పాటు జిల్లా, మండల స్థాయికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు గౌడ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..వివాహానికి విచ్చేసిన అతిథులతో సందడి నెలకొనగా, కైలాష్ నేత రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించింది...

అఖండ భూమి

శుక్రవారం 01-05-2026

# మేడే దినాన్ని కార్మిక దీక్ష దినంగా బునాలి

యూసీసీఆర్ఐ(ఎం-ఎల్)

భారత కమ్యూనిస్టు విప్లవ కారుల సమైక్యత కేంద్రం (ఎం-ఎల్)



**బెల్లంపల్లి ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** సింగరేణి గని కార్మిక సంఘం పిలుపులో భాగంగా,ప్రస్తుత పరిస్థితులు ముందుకు తెచ్చిన సవాలను ఎదుర్కోవడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని కార్మిక వర్గ అంతర్జాతీయ సంఘీభావదినం మేడే ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన అల్లకల్లోల పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఈ యొక్క మేడేను జరుపుకుంటున్నాము.ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులను గమనిస్తే అమెరికా అగ్రరాజ్యం యొక్క ఆధిపత్యం ప్రభావం క్షీణిస్తూ ఉన్నాయనేది స్పష్టంగా కనిపిస్తున్నది.ఆ దేశంలో రాజకీయ సంక్షోభం తీవ్రంగా ఉంది.ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టడుతున్నది, ప్రజాస్వామ్యం,మానవ హక్కులు నియమ నిబంధనలతో కూడిన వ్యవస్థ లాంటి మాటల ముసుగులో జనాలు తమ దోపిడిని ఆధిపత్యాన్ని సాగించిన అమెరికా సంవత్సరాల కాలంగా ట్రంప్ పాలనలో ఆ ముసుగు అన్నిటిని తీసిపారేసింది.అన్ని దేశాలపై ఏకపక్షం గా వాణిజ్య పనులు విధిస్తూ పెద్ద ఎత్తున ఆర్థిక దోపిడికి తెరలేపింది మౌలిక వనరులు,సమృద్ధిగా ఉన్న దేశాల సంపదను దోచుకోవడానికి యుద్ధాలు కొనసాగిస్తున్నాయి.ఆ దేశాలలో ప్రభుత్వాలను పడగొట్టి కొత్త ప్రభుత్వాల ఏర్పాటును ప్రేరేపిస్తున్నది. అత్యకాండలకు పాల్పడుతున్నది.ఆయా దేశాల భూభాగాలను ఆక్రమిస్తానని బహుటంగా ప్రకటిస్తూ ఉన్నది. మరొకవైపున అమెరికా ఆధిపత్య వాద సామ్రాజ్యవాద దోపిడి పెత్తనాలను ఎదుర్కోవడంలో ఆసియా ఆఫ్రికా, లాటిన్,అమెరికా దేశాలతో కూడిన దక్షిణ ది ప్రపంచానికి (గ్లోబల్ సౌత్) చైనా సహాయ సహకారలు అందిస్తున్నది.దురాక్రమణ యుద్ధాల నుండి తమ సార్వ భౌమాధికారాన్ని కాపాడుకోవడంలో ఆయా దేశాలకు తోడ్పడుతున్నది.ప్రధాన సామ్రాజ్యవాద శక్తిగా ఉన్న అమెరికా,పతనం మరింత వేగంగా జరుగుతున్న సమయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికా అనుకూల విదేశాంగ విధానం మరింతగా బట్టలైంది.అమెరికా అడిగిన అన్ని రాయితీలకు అంగీకరించడం అమెరికా సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాల పట్ల మౌనంగా ఉండటం మొదలైన వారిని మోదీ ప్రభుత్వ విధానాలను బట్టబయలు చేస్తాయి. గ్లోబల్ సౌత్ నాయకుడు నని పలికిన ప్రగాభాలని ఉత్త మాటలేనని తేల్చి పారేశాయి,అంతేకాక మోడీ ప్రభుత్వం పొరుగు దేశాల పట్ల జాతీయోన్మాద, యుద్ధోన్మాదలతో కూడిన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది. ప్రజా పోరాటాలను అణిచివేయటం అనేది మోడీ ప్రభుత్వ విధానాలలో అత్యంత ప్రధానమైనది.సైనిక,అర్థ సైనిక,సాయిద పోలీసుల పాలన దేశంలోని అనేక ప్రాంతాలలో నిత్య కృత్యం అయిపోయింది.ఈ పరిస్థితులలో భూమి,ప్రజాస్వామ్యం, స్వతంత్రం కోసం పోరాటమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం,అంటే భూస్వామ్య విధానం రద్దు కోసం, దున్నేవానికి భూమి కోసం పోరాడుతూ వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడే హక్కును డిమాండ్ చేయడం అమెరికా అగ్రరాజ్యం,సామ్రాజవాదం,యొక్క ప్రభావం లేని స్వసంత్రమైనటువంటి విదేశాంగ విధానశీకోసం పోరాడటం, పోరాటానికి నాయకత్వం వహించడనికి కార్మిక వర్గం సిద్ధం కావాలి,విప్లవ కార్మిక వర్గం కార్మిక వర్గం యొక్క నిజమైన రాజకీయ ప్రతినిధులైన కమ్యూనిస్టు విప్లవకారుల వెనుక సమీకృతులై కార్మిక వర్గం తన ఈ బాధ్యతను నిర్వహించాలని,ప్రపంచ కార్మికులారా ఏకం కండి పోరాడితే పోయేదేమిలేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్మికుల కోసం అంబాల మహేందర్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కార్యదర్శి యూసీసీఆర్ఐ(ఎం-ఎల్)పార్టీ భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యత కేంద్రం(మా-లే)తెలంగాణ ఒక ప్రకటనలో తెలిపారు...

# నేరాలు నియంత్రించడానికే కాటన్ సర్చ్

తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య.





**బెల్లంపల్లి ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** నేరాల నియంత్రణ కొరకే కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య అన్నారు.తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచలాపూర్ గ్రామంలో గురువారం ఉదయం కాటన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...నేరాల నియంత్రణ కొరకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని,ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అందువల్ల ప్రతి ఒక్కరు వాటిని తమ పరిధిలో అమార్చుకోవాలని ప్రధాన కూడల్లతో పాటు ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ పెట్టుకోవడం ద్వారా ఏదైనా దొంగతనాలు జరిగినప్పుడు దొంగలను పట్టుకోవడానికి ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అదేవిధంగా వ్యవసాయ సీజన్ ప్రారంభ నేపథ్యంలో నకిలీ విత్తనాలను ఎవరు వాడరాద ని వాటివల్ల పంట నష్టం జరిగిన కూడా ప్రభుత్వ నుండి ఎలాంటి రుణం వర్తించదన్నారు.గ్రామంలో ఎక్కడైనా నకిలి పత్తి విత్తనాలు అమ్ముతున్నట్లు గాని రైతుల పొలాల్లో పెడుతున్నట్లుగాని సమాచారం అందితే తమకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.అదేవిధంగా మైనర్ పిల్లలకు మోటారు వాహనాలను ఇవ్వరాదని ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లరాదని ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని ప్రతి ఒక్క వాహనదారుడు మద్యం సేవించకుండా వాహనాలను నడపాలని తమ సిబ్బంది ప్రతిరోజు తనిఖీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో అసాంఘిక శక్తులకు ఎవరు తావివ్వొద్దని అపరిచిత వ్యక్తులు కనబడితే తమకు సమాచారం అందించాలన్నారు.వేసవి నేపథ్యంలో విహారయాత్రకు వెళ్లేవారు కానీ,ఇంటి బయట నిద్రించే సమయంలో ఇంట్లో విలువైన వస్తువులను,నగదు సొమ్మును ఉంచుకోకూడదని బ్యాంకు లాకర్లలల్లో భద్రపరచుకోవాలన్నారు.యువత ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలైన గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని ప్రతి ఒక్క యువత శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆయన కోరారు.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం కమ్యూనిటీ కార్యక్రమంలో భాగంగా తనిఖీ సమయంలో పట్టుబడిన వాహనాలకు జరిమానా విధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై ప్రసాద్ రావు,కన్నెపల్లి ఎస్సై భాస్కరరావు,మాదారం ఎస్ఐ సౌజన్య, భీమిని ఎస్సై తోపాటు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటో తెలుసా?

# చాలా మందికి తెలియని విషయం!




భారతీయ రైల్వేలు లోకోమోటివ్‌లలో అనేక మార్పులు చేశాయి. నైట్రోజన్‌తో నడిచే లోకోమోటివ్‌ను కూడా సిద్ధం చేశారు. హర్యానాలో దీని కోసం ఒక ప్లాంట్ నిర్మిస్తున్నారు. త్వరలో నైట్రోజన్ రైళ్లు కూడా నడుస్తాయి. సీఎన్‌జీ లోకోమోటివ్ కూడా తయారు చేశారు.. రైలులో ప్రయాణం సరదాగా ఉంటుంది. అందుకే చాలా మంది విమానంలో కాకుండా రైలులో ప్రయాణించడానికి ఇష్టపడతారు. ఇప్పుడు సెమీ హైస్పీడ్ రైలు అంటే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ప్రారంభమైంది. ఈ రైలు అత్యంత ఆధునిక రైలు. దీనిలో ప్రయాణించడం ఆనందాన్ని కలిగి ఉంది. అన్ని రకాల రైళ్లను వాటి గమ్యస్థానానికి తీసుకెళ్లడానికి ఇంజిన్ ప్రత్యేకమైనది. వేర్వేరు రైళ్లలో వివిధ రకాల ఇంజిన్లు అమర్చబడి ఉంటాయి. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటి? చాలా మంది ఇంజిన్ పేరుతోనే తెలుసు.

**ఈ తప్పులు చేస్తే మీ క్రెడిట్ స్కోరు 100 పాయింట్లు తగ్గవచ్చు.. జాగ్రత్త!**

సాధారణ భాషలో దీనిని ఇంజిన్ అని పిలుస్తారు. కానీ రైల్వే మాన్యువల్ ప్రకారం.. దీనిని లోకోమోటివ్ అని పిలుస్తారు. సంక్షిప్తంగా దీనిని లోకో అని కూడా పిలుస్తారు. వ్యావహారిక భాషలో దీనిని ఇంజిన్ అని పిలుస్తారు కాబట్టి, సాధారణ ప్రజలు దీనిని ఇంజిన్ పేరుతో కూడా పిలుస్తారు. చాలా తక్కువ మందికి దాని అసలు పేరు తెలిసి ఉంటుంది. దాని అసలు పేరు తెలుసుకోవాలి. భవిష్యత్తులో ఎవరైనా మిమ్మల్ని అడిగితే, మీరు త్వరగా సమాధానం ఇవ్వవచ్చు. మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం 13 వేలకు పైగా లోకోమోటివ్‌లు: ప్రస్తుతం దాదాపు 13 వేల ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. గూడ్స్ రైళ్లను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య 23 వేలకు చేరుకుంటుంది. ప్యాసింజర్ రైళ్లలో లోకల్ రైళ్లు, లు ఉన్నాయి. వీటికి ప్రత్యేక ఇంజిన్ లేదు. ఇంజిన్ కోచ్‌కు అనుసంధానించబడి ఉంటుంది. ఆధునిక రైలు వందే భారత్ ఈ కోవకు చెందినది. దేశంలో మొత్తం ఇంజిన్ల సంఖ్య 13 వేలకు పైగా ఉంది. ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌గా.. భారతీయ రైల్వేలు నెమ్మదిగా జీరో కార్బన్ వైపు పయనిస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని డీజిల్ ఇంజన్లు నెమ్మదిగా విద్యుత్ ఇంజిన్లుగా మారుతున్నాయి. ప్రస్తుతం 10 వేలకు పైగా విద్యుత్, దాదాపు నాలుగు వేల డీజిల్ ఇంజన్లు ఉన్నాయి. ఈ విధంగా 63 శాతం ఇంజన్లు విద్యుత్. అలాగే 37 శాతం డీజిల్ ఇంజిన్లు ఉన్నాయి. లోకోమోటివ్‌లు కూడా.. భారతీయ రైల్వేలు లోకోమోటివ్‌లలో అనేక మార్పులు చేశాయి. నైట్రోజన్‌తో నడిచే లోకోమోటివ్‌ను కూడా సిద్ధం చేశారు. హర్యానాలో దీని కోసం ఒక ప్లాంట్ నిర్మిస్తున్నారు. త్వరలో నైట్రోజన్ రైళ్లు కూడా నడుస్తాయి. సీఎన్‌జీ లోకోమోటివ్ కూడా తయారు చేశారు. (ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మొదటిసారిగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ తో నడుస్తున్న బహుళ యూనిట్లను ప్రవేశపెట్టింది. అత్యంత శక్తివంతమైన లోకోమోటివ్, దాని లక్షణాలు: భారతదేశంలో అత్యంత శక్తివంతమైన ఎలక్ట్రిక్ లోకోమోటివ్, 12,000 హార్స్‌పవర్. ఇది 6,000 టన్నులకు పైగా లాగగలదు. గరిష్టంగా గంటకు 120 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. దీనిని బీహార్‌లోని మాధేపురాలో ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టోమ్‌తో నిర్మించారు. ఇది డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కోసం రూపొందించబడింది. అలాగే హెల్త్‌హబ్ టెక్నాలజీని కలిగి ఉంది. ఇది కండిషన్-బేస్డ్ మెయింటెనెన్స్‌ను అనుమతిస్తుంది.

## అదృష్టం అంటే ఇదే.. 30 ఏళ్ల క్రితం రూ.1లక్ష పెట్టుబడి పెడితే.. రూ.80 కోట్లు లాభం!




ఓ వ్యక్తికి ఇంట్లో బీరువాలో దాచిన పాత పేపర్ల రూపంలో ధనలక్ష్మి వరించింది. ఎప్పుడో 90%లో అతని తండ్రి కొన్న స్టాక్ మార్కెట్ షేర్ తాలూకు పేపర్లు ఇప్పుడు ఏకంగా కోట్ల ధర పలికాయి. అంతే ఒక్కసారిగా ఎగిరిగంతేశాడు. 30 ఏళ్ల తర్వాత సదరు షేర్ పేపర్ల మార్కెట్ విలువ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. సౌరవ్ దత్తా అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పెట్టిన పోస్టు ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. అతని వివరాలు పూర్తిగా తెలియనప్పటికీ సౌరవ్ పోస్టు సర్వత్రా చర్చణీయాంశంగా మారింది. దీంతో ఈ పోస్టు ఏ మాత్రం అనుభవంలేని పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. సౌరవ్ తన దివంగత తండ్రి నుంచి స్టీల్ షేర్లను వారసత్వంగా పొందానని, ఇది ఊహించని విధంగా కోట్ల లాభం తెచ్చిపెట్టిందని పేర్కొంటూ ఎక్స్ ఖాతాలో శనివారం (జూన్ 7, 2025) పోస్ట్ చేశారు. 1990లలో కేవలం రూ.1 లక్షకు కొనుగోలు చేసిన ఈ షేర్లు 30 యేళ్ల తర్వాత ప్రస్తుతం దాదాపు రూ. 80 కోట్ల మార్కెట్ విలువకు పెరిగాయని తెలిపాడు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈక్విటీ మార్కెట్లలో దీర్ఘకాలిక పెట్టుబడుల ప్రయోజనాలకు ఈ సంఘటన ఓ నిదర్శనం. సరైన సమయంలో నాణ్యమైన కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలంలో ప్రయోజనాలను అందిస్తుంది. నెటిజన్లు ఈ పోస్టుపై భిన్నంగా స్పందిస్తున్నారు. అధిక మంది దీర్ఘకాలిక పెట్టుబడులకు మద్దతు ఇస్తున్నారు. బలమైన వ్యాపారాలలో వాటాలను విక్రయించడానికి తొందరపడటం కంటే, పెట్టుబడిదారులు సమయానికి రాబడిని ఉత్పత్తి చేయడానికి అవకాశం ఇవ్వాలని ఓ నెటిజన్ అభిప్రాయపడ్డాడు. అయితే ప్రస్తుత టాపిక్ పెట్టుబడి గురించి మాత్రమే కాదు.. ఇది ఆర్థిక వారసత్వాలను నిర్మించడం గురించి కూడా అని ఒక నెటిజన్ పేర్కొన్నారు. కొనండి.. మర్చిపోండి.. అంటూ ఇంకో నెటిజన్, నాణ్యమైన స్టాక్‌లను కొనుగోలు చేయడం, రోజువారీ లావాదేవీలు విస్మరించడం అద్భుతాలు చేస్తుందని మరో నెటిజన్ కామెంట్ సెక్షన్‌లో పేర్కొన్నారు. స్టాక్ స్ప్లిట్‌లు, బోనస్ ఇష్యూలు, డివిడెండ్ చెల్లింపులు వంటి కార్పొరేట్ చర్యలు సంచిత ప్రభావం సంపద సృష్టికి గణనీయంగా దోహదం చేస్తాయని ఇంకొకరు రాసుకొచ్చారు. ఆమెకు 90.. అతడికి 95ఏళ్లు.. 70ఏళ్లుగా సహజీవనం!.. విచిత్ర ప్రేమ కథ అడవిలో 3 రోజులుగా ఆగి ఉన్నకారు.. దగ్గరికెళ్లి చూడగా షాకింగ్ సీన్! మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకుల గల్లంతు! అంతా 20 ఏళ్లలోపు వారే జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్ కన్నుమూత.. ఇక ప్రస్తుత స్టాక్ మార్కెట్‌లో స్టీల్ బలమైన ట్రాక్ రికార్డ్‌ను ప్రతిబింబిస్తుంది. గత షేర్ ధర రూ.1,004.50 వద్ద ముగిసింది. ఇది మునుపటి సెషన్ ముగింపు రేటు రూ.968.65కు 3.70% పెరుగుదలను సూచిస్తుంది. 1996లో కంపెనీ పబ్లిక్ లిస్టింగ్ అయినప్పటి నుండి %జీూఔ% స్టీల్ షేర్ విలువ ఏకంగా 4,865 శాతానికిపైగా పెరిగింది. అప్పట్లో షేర్లు ఒక్కొక్కటి కేవలం రూ.20 కంటే తక్కువ ధరకు ట్రేడ్ అయ్యేవి.

## ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?




నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది.. నవజాత శిశువుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు పొందడం చాలా ముఖ్యం.చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది భారతీయ పౌరులకు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది అవసరం. అటువంటి పరిస్థితిలో ఇంకా ఆధార్ కార్డు తీసుకోని వ్యక్తి చాలా అరుదు. కానీ సాధారణ ఆధార్ కార్డు కాకుండా, నీలి ఆధార్ కార్డు కూడా ఉందని మీకు తెలుసా..? దీనితో పాటు సాధారణ ఆధార్ కార్డుతో పాటు నీలి ఆధార్ కార్డును పొందడం కూడా అవసరం. దేశంలో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు నీలి ఆధార్ కార్డులు జారీ చేస్తారు. కార్డును బాల్ ఆధార్ అని కూడా పిలుస్తారు. నీలి ఆధార్ కార్డును తయారు చేయడానికి బయోమెట్రిక్స్ అవసరం లేదు. ఈ బాల్ ఆధార్ కార్డులను బిడ్డ పుట్టిన సమయంలో జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల ఆధార్ కార్డు ద్వారా తయారు చేస్తారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం బ్లూ ఆధార్ కార్డ్ చెల్లుబాటు: ఈ బ్లూ ఆధార్ కార్డును భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా జారీ చేస్తుంది. ఇది 12 అంకెల ప్రత్యేక సంఖ్య. ఈ నీలి రంగు ఆధార్ కార్డు 5 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల కోసం జారీ చేస్తారు. ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు చెల్లుతుంది. దీని తరువాత ఈ ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాలి. ఈ నీలి రంగు ఆధార్ కార్డును 5 సంవత్సరాల వయస్సు తర్వాత ఉపయోగించలేరు. ఈ ఆధార్ కార్డులో పిల్లల ఫోటో మాత్రమే ఉంటుంది.

**రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటో తెలుసా? చాలా మందికి తెలియని విషయం!**

**బ్లూ ఆధార్ కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి:**

ఆన్‌లైన్‌లో నీలిరంగు ఆధార్ కార్డు పొందడానికి మీరు ముందుగా వెబ్‌సైట్‌ను సందర్శించాలి. దీనిలో తల్లిదండ్రులు ఆధార్ రిజిస్ట్రేషన్‌లో పిల్లల అవసరమైన సమాచారాన్ని ఇవ్వడంతో పాటు వారి నంబర్‌ను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం నమోదు కేంద్రాన్ని బుక్ చేసుకోవాలి. ఇక్కడ తల్లిదండ్రుల ఆధార్ కార్డు, చిరునామా రుజువు, పిల్లల జనన ధృవీకరణ పత్రం వంటి అవసరమైన పత్రాలను తనిఖీ చేస్తారు. దీని తర్వాత ఆధార్ కార్డు 60 రోజుల్లోపు జారీ చేస్తారు అధికారులు. ఇది పోస్ట్ ద్వారా ఇచ్చిన చిరునామాకు అందుతుంది. 5 సంవత్సరాల తర్వాత దీనిని అప్‌డేట్ చేసుకోవాలి.

# పదవ తరగతి ఫలితాల్లో గాంధీజీ స్కూల్ ప్రభంజనం...!

మండల టాపర్ గా నిలిచిన కె. దీక్షిత (588/600)

విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించిన చండూరు సబ్ ఇన్స్పెక్టర్ జే.శివ కుమార్











**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 30 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అద్భుత ప్రతిభకనబరిచింది..ఆ పాఠశాలకు చెందిన విద్యార్థిని కె. దీక్షిత 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించి, మండల స్థాయిలోనే ప్రథమ స్థానంలో (మండల టాపర్) నిలిచి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టింది..ఎస్సై అభినందనలు మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన దీక్షితను చండూరు ఎస్సై శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రమశిక్షణతో కూడిన చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, దీక్షిత మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు..హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం : మండల టాపర్ గా నిలిచిన విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు..తమ పాఠశాల విద్యార్థులు ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని,ఈ ఏడాది కూడా మండలంలోనే టాప్ నిలవడం గర్వకారణమని వారు హర్షం వ్యక్తం చేశారు..దీక్షిత అద్భుత విజయం పట్ల తోటి విద్యార్థులు, స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు...

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559